జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No : TELTEL/2008/24799
శుక్రవారం 15 ఆగస్టు 2025
ఆదిలాబాద్, హైదరాబాద్
సంపుటి: 18 | సంచిక: 160
పేజీలు: 12 | వెల: రూ.5

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL



## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

- ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం

మిగతా 2లో..

# మెరుపు వరదలు

- కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 46మంది మృత్యువాత
- భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
- సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం



**జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 46 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది.**

శ్రీనగర్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

మిగతా 2లో..

## కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్దరణ

**ప్రభుత్వం స్పందన కోసం ఎదురుచూపు**
**సుప్రీంలో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్**

న్యూఢిల్లీ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది. ఉగ్రదాడిని, దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న

మిగతా 2లో..

## మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ- మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటు- హక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్-20కి సవరణ చేశారు.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**మైనర్ బాలికపై అత్యాచారం, హత్య కేసులో ఉరిశిక్ష**

నల్గొండ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమీా ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత

మిగతా 2లో..



## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదప ూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

**తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు**
**పోలీస్ శాఖ, టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డిజిపి**

హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో ే

మిగతా 2లో..

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

- తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి. 22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



న్యూఢిల్లీ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో

మిగతా 2లో..




# సంపాదకీయం

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య ప్రక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# మెరుపు వరదలు

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది. ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటిపేజీ తరువాయి..

పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు-హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం÷-ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.



## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు


మొదటిపేజీ తరువాయి..

పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది.




## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

మొదటిపేజీ తరువాయి..



కటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు- పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్ల కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు- తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ -2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

## కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మాసనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు- చేసి, ఓ కచ్చితమైన సమయాన్ని నిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు.

## హెూతీ (బీ) గ్రామంలో రేషన్ కార్డ్ పంపిణీ

జహీరాబాద్, ఆగష్టు 14( ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హెూతీ (బీ) గ్రామంలో గురువారం తెల్ల రేషన్ కార్డులు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ



నాయకులు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు అందించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఒక పేదలకు కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి తెల్ల రేషన్ కార్డ్ పంపిణీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అది కాంగ్రెస్ పార్టీతో సాధ్య మైందని పేర్కొన్నారు. గతంలో కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ ఇప్పుడు తెలంగాణలో కానీ పేద ప్రజలకు మరియు అన్ని వర్గాలకు శంక్షమం దక్కిందంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం గతంలో కూడా ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి పేద ప్రజలకు ఆదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు కావచ్చు ఉచిత బస్సు రవాణా కావచ్చు ఇంకా అనేక పథకాలు తెచ్చి పేద ప్రజలకు ఆదుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కాబట్టి ప్రజలందరూ అదేరా పడుకుంటా కాంగ్రెస్ పార్టీతోనే ఉండాలని ఇకముందు కూడా పేద ప్రజలకు అన్ని వర్గాలకు న్యాయం చేయలా అన్ని వర్గాలకు కూడా సముచిత పథకాలు అందజేసి వాళ్ళని ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెూతీ (బీ) గ్రామ అధ్యక్షులు ఎస్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, మహమ్మద్ వాజిద్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మొహమ్మద్ జాకీర్ పటేల్, మొహమ్మద్ అల్లావుద్దీన్, సురేష్ ,వెంకట్ ,అవినాష్ మొహమ్మద్ సాబీర్ పటేల్ గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్,ఆగష్టు 14( ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గం కోయిల్ మండల్ పరిధిలో కవ్వెళ్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటైన స్టార్ నసీబ్ హెూటల్ ప్రారంభోత్సవ





కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మనలను పొందాలని, వ్యాపారాన్ని దినదినాభి వృద్ధి చెందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ తాంజీమ్, కొహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, సీనియర్ నాయ కులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్, మాజి సర్పంచ్ కలీమ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Yedlapalli Nagarani D/o Yedlapalli Chitti Babu R/o H.No. 4-3-289/2, Municipal Quarters, Adilabad is the owner of Plot No. 57, measuring 40' x 60'=2400 Sq Fts, in Sy.No. 54, situated at Village, G.P. & Mdl; Mavala, Adilabad, within the limits of Adilabad Municipality.

That, the original link document No. 1114/1997 has been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.

If any one finds the above document kindly handover to undersigned.

If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived

Dt: 14-08-2025

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH Building,
N.H.No.44, Adilabad
**Cell: 9440005500**

**ప్రకటన**

రామవరం నుండి హైదరాబాద్ కు బస్ లో గత నెల 14 వ (జూలై 14 న) తేదీన ప్రయాణిస్తుండగా ధరగాని శ్రీనివాస్ తండ్రి వీరయ్య కు చెందిన 1541 / 2010 రిజిస్ట్రేషన్ నెంబర్ గల డ్రాక్యుమెంట్ పేపర్ పోయినవి. ఇవి దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాము.

ఇట్లు
**ధరగాని శ్రీనివాస్ తండ్రి వీరయ్య**
గ్రామం:రామవరం, మండలం:కొడకండ్ల
జిల్లా: జనగామ, సెల్. : 91777 52411

## ఉత్తమ సింగరేణియన్‌లకు సన్మానం





**జైపూర్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్టిపిపి నుండి ముగ్గురు ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా స్టోర్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ జోగు పర్యుషను ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపిక చేశారు. ఆయనకు కొత్తగూడెంలో ప్రకాశం స్టేడియంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సిఎండి బలరాం, ఐఆర్ఎస్ చేతుల మీదుగా సన్మానం జరగనుంది. అలాగే ఎస్టిపిపి స్థాయిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో సివిల్ సూపర్‌వైజర్ కుమురం శ్రీనివాస్, కోల్ క్వాలిటీ విభాగానికి చెందిన క్లర్క్ ఎండి అమీనుల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక య్యారు. వీరిని ఎస్టిపిపి లో జరిగే వేడుకలో ఘనంగా సన్మానించనున్నారు. ఉత్తమ ఉద్యోగులను ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జీఎం కే.శ్రీనివాసులు అభినందించారు. అధికారులు, సహోద్యోగులు కూడా వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచంతో పోటీపడాలి

- ఏపిఎచ్ఎంఇఎల్ సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
- విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మంచిర్యాల, 14, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (ఏపిఎచ్ఎంఇఎల్) ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపిఎచ్ఎంఇఎల్‌ను సింగరేణి సిఎండి బలరాంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులు, మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఏపిఎచ్ఎంఇఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని, సంస్థలో పనిచేసే అధికారులకు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తున్నామని, వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తా మని , స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని , రాష్ట్రాల ప్రగతికి దోహద పడవచ్చన్నారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలని, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలని, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని, కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచన లతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుం దని తెలిపారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కు అవసరమైన కొత్త యం త్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని భెల్ మాదిరిగా ఏపిఎచ్ఎంఇఎల్ పనిచేస్తుందని, థర్మల్ పవర్ స్టేషన్స్ కు అవసర మైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తు చేస్తుందని, ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఎండి బలరాం, ఏపిఎచ్ఎంఇఎల్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజుకు గుర్తుగా మొక్కను నాటిన విద్యార్థి

- పిల్లలకు ప్రకృతిపై పాఠశాల అవగాహన కల్పించడం
- ప్రాథమిక దశ నుంచి మొక్కలపై మక్కువ చూపేలా ప్రోత్సహించడం



**బోథ్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని ధన్నూర్ బి.గ్రామానికి చెందిన షేక్ అలీ రిజ్వాన దంపతుల పెద్ద కుమారుడు ఆశిక్ అలీ బోథ్ పట్టణ సమీపాన గల యూ టర్న్ స్కై అండ్ ప్రైమరీ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నాడు. కాగా గురువారం ఆశిక్ అలీ పుట్టిన రోజు. ప్రతి పుట్టిన రోజున తాను చదువుకునే పాఠశాలలో మొక్కను నాటడం అలవాటుగా చేసుకున్నాడు. గురువారం కూడా పుట్టిన రోజుకు గుర్తుగా పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బందితో కలిసి మొక్క నాటారు. ఆశిక్ అలీ కి చిన్ననాటినుండే పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండటం పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆశిక్ అలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అల్లం సాయి కృష్ణ, రవి, గురు, షేక్ అలీ, పురుషోత్తం, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

- మా విద్యార్థుల బతుకు భవిష్యత్తుకు వర్సిటీ మంచి మార్గం
- ఉన్నత విద్య అందుబాటులో లేక ఎందరో విద్యార్థులు విద్యకు దూరం
- యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి
- స్వామి వివేకానంద యూత్ కౌట బి



**బోథ్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ కౌట బి గ్రామానికి చెందిన స్వామి వివేకా నంద యూత్ ఆధ్వర్యంలో గురువారం బోథ్ డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ లేకపోవడంతో ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దురమవుతున్నారని అన్నారు. హైదరాబాద్, వరంగల్ వంటి నగరాలకు వెళ్లి చదువుకోవడం ఆర్థికంగా పెను భారంగా మారుతుందని దీంతో వారు మధ్యలోనే చదువులు మానివేస్తు న్నారని అన్నారు. యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం విద్య పరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వాలు స్పందించి ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. యూనివర్సిటీ ఏర్పాటు వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో రాజేందర్,మణికంఠ ,వెంకటేష్ ,పవన్ పోటీ పరీక్షలు నిపుణుడు గోడిసెల రమణా గౌడ్ గారు పాల్గొన్నారు.

# చదవాలంటే బురదలో నడవాలి

- చదువుకు పంపాలంటే భయమేస్తోంది-తల్లిదండ్రులు
- నేటి రోజుల్లో చదువుకునేదెలా..భవిష్యత్తులు మారేదెలా
- తల్లిదండ్రుల కలలను నెరవేర్చేదెలా




**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు14 :** ఆసిఫాబాద్: వాంకిడి మండలంలోని పలు గ్రామాల్లో చదువుకునే బాల పిల్లలు తప్పనీతిప్పలు పడుతున్నారు. జైత్పూర్ గ్రామంలో పిల్లలు బడికి వెళ్లాలంటే బురదలో నడుచుకుంటూ పోవాల్సిందని, గ్రామానికి చెందిన మహేష్ ఆవేదన వ్యక్తంచేశాడు.. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బడికి వెళ్లాలంటే ఈ మార్గమే దిక్కని అన్నారు. సరైన రహదారి సౌకర్యం లేక పిల్లలు బడికెళ్లాలంటే చిన్నపిల్లలు నానావస్థలు పడుతున్నారని వాపోయారు. ఈ రోజుల్లో చదువుకు పోయే మార్గం ఇలా ఉంటే పిల్లలకు చదువుకోవాలన్నా.. విరక్తి పుడుతుందని తెలిపారు. చదువు కొనేందుకు పిల్లలు అలా బురదలో నడుస్తుంటే పిల్లల తల్లిదండ్రుల కంట్లో కన్నీళ్లు తిరుగుతున్నాయని వాపోయారు. బడికి చేరే వరకు పుస్తకాలను బ్యాగ్ ను మోస్తూ బడికి చేరే వరకు అభంశుభం తెలియని విద్యార్థి బాలలు అష్టకష్టాలు పడాల్సి వస్తోందన్నారు. మరికొందరు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు బురదలో జారీ పడితే జరగరానిది జరిగితే ప్రమాదం ఎప్పుడు ఎలా వస్తుందో తెలియదని,ఎక్కడ ఏముంధో ఏ ప్రమాదం ఉందో చిన్నపిల్లలకు ఏం తెలిసి ఉంటుందని బడికి పంపడానికి జంకుతున్నమంటున్నారు. దీంతో నేటివిద్య పిల్లలకు నేటి బాలలకు దూరం అవుతుందనే తెలుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఒడ్డు మీదుగా కిలోమీటరు దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. గ్రామంలో జనాభా 1000 వరకు ఉంటుందని తెలిపారు. వర్షాకాలంలో ఈ గ్రామ పిల్లల ఇబ్బందులు వర్ణనాతీతం అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని పిల్లలకు బడికి వెళ్ళడానికి రోడ్డు సౌకర్యం తమ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. బడికి వెళ్లేందుకు 1 కి.మీ. మేర రోడ్డంతా బురదతో చిందరవందరగా వర్షాలు వచ్చినప్పుడు తయారవుతుందన్నారు. రోడ్డు సమస్యపై అధికారులకు పలుమార్లు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. బడికి వెళ్లిన చిన్నారులు తిరిగి గ్రామానికి నివాసాలకు చేరుకునే వరకు వారికోసం తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఎదురు చూడాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలోనే ఈ దారి సమస్య పిల్లలు చదువుకు పోయేందుకు అంతరాయం ఉంటుందని తెలిపారు.పిల్లలను ప్రతిరోజూ బడికి పంపాలంటేనే ఒంట్లో జంకు మొదలవుతుందని, తల్లిదండ్రులు భయమేస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లే రోడ్డుకు సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని గ్రామస్థుడు మహేష్ తెలిపారు. మట్టిలో ఆడకు, ఒళ్లంతా మురికి చేసుకోకని పిల్లలకు చెప్పని తల్లిదండ్రులు ఉండరు.ఇక్కడ భవిష్యత్తు కోసం బురదలో నడుస్తూ పోరా బిడ్డ అన్నట్లుగా స్థానాలు చేయించి, స్కూల్ యూనిఫామ్ వేయించి పంపిస్తే బురదలో పిల్లలు ఇంటికి వచ్చే సరికి వాళ్ల బట్టలు పాడైపోతున్నాయని మరుసటి బట్టలు ఉండటం లేదని స్కూల్ యూనిఫామ్స్ లేవని పిల్లలు తల్లిదండ్రులు బెంగపడు తున్నారు. ఇదొక్కటే గ్రామ స్కూల్ పిల్లల పరిస్థితి కాదని మిగతా కొన్ని గ్రామాల్లోని స్కూల్ పిల్లలు బడికి పోవాలంటే బురదలో నడవాల్సిందే అన్నచందంగా స్కూల్ కు పోయే రహదారులు ఉన్నాయని సమాచారం. ఈరోజుల్లో అస్సలే చదువులు అంతంత మాత్రంగా ఉన్నాయని,దీనికి తోడు చదువుకు పోయే రహదారులు అధ్వాన్నంగా ఉంటే పిల్లలు చదువులు సాగిదెట్లా భవిష్యత్తులు మారేదెట్లా అనేది గమనార్హం.

# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు ఏర్పాట్లతో సిద్ధం!

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల రూరల్ ఆగస్టు 14(ప్రజాజ్యోతి) :** వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు 2 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రాంతంలో గల చెరువును డి.సి.పి. ఎ.భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు, ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వేలు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితుల దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 90 మంది సభ్యులతో 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రభుత్వ సూచన మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, జిల్లాలోని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల రక్షణకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కొమురంభీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** వచ్చే 3 రోజులలో రానున్న 24 గంటలు అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో వర్ష పరిస్థితులలో ప్రజారక్షణ దిశగా చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ వాతావరణ సూచన మేరకు వచ్చే 3 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో రానున్న 24 గంటలు మరింత కీలకమైన సమయమని ప్రజల రక్షణ దిశగా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా అడ్డుకొని సిబ్బందితో పహారా ఉండాలని తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో సహాయ చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులలో ఉన్న అధికారులు, సిబ్బందిని సెలవులు రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, రైల్వే లైన్లు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వే లు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారచి వర్షం నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లో లెవెల్ వంతెనల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

**కొమరం భీమ్ :** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్, కౌటాల, దహేగాం మండలాలలో కురిసిన భారీ వర్షం కారణంగా వాగులు ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని 13 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని, 13 లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పంచాయితీ రాజ్ రహదారులపై కల్వర్టులు 3 చోట్ల కొంత మేర దెబ్బతినడం జరిగిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రాణ, పశు నష్టం జరగలేదని జిల్లా యంత్రాంగం రాబోవు మూడు రోజులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, పంచాయితీ రాజ్ ఈ.ఈ. ప్రభాకర్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, నీటిపారుదల శాఖ ఈ. ఈ. గుణవంత్ రావు, మిషన్ భగీరథ ఈ. ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకానికి ఆధార్ కార్డు అడ్డంకి?

**మంచిర్యాల రూరల్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆడపడుచులకు ఆర్టీసీ బస్సులలో రాష్ట్రమంతటా ఉచితంగా ప్రయాణించడానికి జీరో టికెట్ వ్యవస్థ తీసుకొచ్చింది. ఆ పథకమే " మహాలక్ష్మి పథకంగా " ముందుకు సాగుతున్న తరుణంలో ఆర్టీసీ బస్సు కండక్టర్లు ఆధార్ కార్డ్ చిరునామాలో ఆంధ్రప్రదేశ్ ఉండడాన్ని తీవ్రంగా పరిగణించి ఆడపడుచులకు మార్పు చేసుకోవాలని, ఉచిత ప్రయాణాన్ని నిరాకరించి టికెట్లు జారీ చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భారతదేశ పౌరులందరికీ " ఆధార్ కార్డును " ప్రభుత్వం రూపొందించింది. దాంట్లో భాగంగానే చిరునామా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ప్రజలందరికీ నమోదయింది. కొంతమంది ప్రజలు వారి ఆధార్ కార్డులను మార్పులు చేర్పులు వారి అవసరాల నిత్య చేసుకోవడం జరిగింది. కొంతమంది ప్రజలు వారి ఆధార్ కార్డులలో ఆంధ్రప్రదేశ్ గా అప్పటి నమోదుని కాలక్రమేనా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సిన ఆర్టీసీ యాజమాన్యం బేఖాతారు చేస్తూ ఆడపడుచులను ఉచిత ప్రయాణం కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ఆడపడుచులందరికీ చిరునామను సాకుగా చూపకుండా ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు...



**బేజ్జూర్, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని శివాలయంలో శ్రావణమాసం సందర్భంగా అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక ప్రసాద పూల అలంకరణలతో ఘనంగా పూజ నిర్వహించారు. శివ నామస్మరణతో ఆలయం మారుమోగింది. ఉదయం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మత్తడి చెరువు మరమ్మతులు చేపట్టాలి



**జన్నారం, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కవ్వాల్ రాముల చెరువు లోకి వర్షం ద్వారా వచ్చే మత్తడి వాగు మరమ్మత్తులు చేయించాలని కోరుతూ మండలంలోని కవ్వాల గ్రామానికి చెందిన రైతులు గురువారం రోజున మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ డిఇ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందచేశారు. వర్షం పడినప్పుడు మత్తడి చెరువు ద్వారా నీరు రామలచెరువుకు చేరి పంటలు పండుతాయి అని మత్తడి భాగం నుంచి రాముల చెరువుకు నీరు వచ్చే కాలువ తగ్గిపోవడంతో నీరు మొత్తం వృధా పోతుందని తక్షణమే మరమ్మత్తులు చేపించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సక్రు నాయక్, శ్రీనివాస్ నాయక్, పోష గౌడ్ ,వెంకటేష్ గౌడ్ , మహమూద్, రాజన్న, దుబ్బయ్య , గంగన్న, తదితరులున్నారు.

## 16న అండర్ 15 బాల బాలికల వాలీబాల్ ఎంపిక పోటీలు

**జన్నారం, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య తెలంగాణ ఆదేశాల మేరకు పాఠశాల క్రీడా సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్.జి.ఎఫ్ అండర్ 15 బాల బాలికల వాలీబాల్ ఎంపిక పోటీలు జరుగునని మండల విద్యాధికారి విజయకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 16వ తేదీన జరిగిన వాలీబాల్ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18 మరియు 19 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో మంచిర్యాల జిల్లా తరపున పాల్గొన్నారు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 16వ తేదీ ఉదయం 9 గంటల వరకు రిపోర్ట్ చేయాలని, ఇతర వివరాలకు సంప్రదించగలరని కోరారు.


## మండల కేంద్రంలోని తిరంగా యాత్ర బైక్ ర్యాలీ



**రెబ్బెన (ప్రజాజ్యోతి) :** మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గారి హాయంలో దేశం నలుమూలల అభివృద్ధి చెందుతుందని మన జాతీయ పౌరులు విదేశాలలో సైతం గర్వంతో తిరుగ గలుతున్నారంటే మన దేశ ప్రత్యేకత అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గుల్బాం చక్రపాణి, బిజెపి జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, బిజెపి రెబ్బెన మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు, జిల్లా నాయకులు గోలెం తిరుపతి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగరపు సంజీవ్, జిల్లా సీనియర్ నాయకులు రాచకొండ, జగన్నాథ ఓదెలు, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్, మండల నాయకులు బక్క ఆనంద్, శాంతయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రక్షాళన చేయాలి

- ఓఎంసిసి అధ్యక్షులు బొలిశెట్టి కిషన్



**మంచిర్యాల, 14, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను ప్రక్షాళన చేయాలని ఓల్డ్ మంచిర్యాల్ క్రికెట్ క్లబ్ (ఓఎంసిసి) అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ అన్నారు. గురువారం పట్టణంలోని శివాజీ గ్రౌండ్లో గురు క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి .ఈ పోటీలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుముల నరేష్ ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో క్రీడా పోటీలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు క్రీడల కోసం అన్ని రకాల వసతులతో స్టేడియం నిర్మాణంకు శ్రీకరం చుట్టారని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ కిషన్ మాట్లాడుతూ, జిల్లాలో హెచ్సీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా ఎచ్ సి ఏ అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరపాలని, ఈ విషయమై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురు అకాడమీ నిర్వాహకులు దుర్గాప్రసాద్, ఎం ఎ విజయ్, వివేక్, నాయకులు తుముల ప్రభాకర్, అమ్రోస్, ఎడ్ల మల్లేష్, ఎలుక శ్రీనివాస్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా , క్రికెట్ క్రీడాకారుల కోసం సుమారు 20 వేల విలువ చేసే మ్యాట్ ను సీనియర్ క్రీడాకారులు బొలిశెట్టి కిషన్, తూముల ప్రభాకర్ గురు అకాడమీకి అందజేశారు. క్రీడాకారుల అభివృద్ధికి తమ వంతు సేవలను అందిస్తామని తెలిపారు.

# నిండుకుండలా సంగంబండ రిజర్వాయర్

– 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు డిఈ సురేష్, ఏఈలు సంజీవ్, భానుచంద్ 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 3000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో మూడు గేట్ల ద్వారా 3000 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.65 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు 5 ఐదు గేట్ల ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా డి ఈ సురేష్ మాట్లాడుతూ సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దిగువ పెద్దవాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద రెండు గేట్లు ఓపెన్

– దిగివకు నీటి విడుదల





**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని భారీ మధ్యతరః ప్రాజెక్ట్ అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులు గురువారం ఉదయం రెండు గేట్లను ఓపెన్ చేసి దిగువకు నీటిని విడుదల చేశారు. గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు దగ్గర 31 అడుగులకు నీరు చేరింది. మొత్తం 33 అడుగులకు గాను 31 ఫీట్ల వద్ద నీరు ఉన్నది. ఇన్ఫ్లో 1500 క్యూసెక్కుల నీరు ఉండగా ఔట్ ఫ్లో 1 500 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం నీటి నిలవ 2.2 టీఎంసీలు నీరు ఉన్నాయని అధికారులు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ డ్యాం సందర్శించారు. ఏవైనా అవసరం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు చెప్పారు.

# నిండుకుండలా మారిన డోకుర్ అండర్ పాస్ బ్రిడ్జి

– ఇండ్లలోకి చేరిన వర్షం నీరు





**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని డోకూరు గ్రామం వద్ద రైల్వే గేటు వద్ద ఏర్పాటుచేసిన అండర్ పాస్ బ్రిడ్జి వర్షపు నీటితో నిండుకుండలా మారిపోయినది. దానివలన వర్షపు నీరు అంత కూడా చుట్టుపక్కల ఇళ్ళలోకి చేరిపోయినది. దాని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అండర్ పాస్ బ్రిడ్జి పూర్తిగా నిండిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అండర్ పాస్ బ్రిడ్జి ఈ స్థాయికి వచ్చిందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ తీసుకొని అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నీరు లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజల ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మహాసభలు జయప్రదం చేయండి

– పోస్టర్ను విడుదల చేసిన రైతులు



**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** ఏ ఐ యు కె ఎస్ రాష్ట్ర మహాసభలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఆగస్టు 25,26,న నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కొండారెడ్డి తెలిపారు. ఎత్తి మహాసభల విజయవంతమైంది. వెంకటగిరిలో గురువారం రైతు సంఘం నాయకులు పోస్టర్ ను విడుదలచేశారు. రైతులా సమస్య పై మరియు మూడు నల్లచట్టలకు వెతిరేకంగా. యూరియ కోరతను తగ్గించాలని స్వామినాథన్ కమీషన్ అమలుచేయాలి. ఈ సభకు అధిక సంఖ్యలో తరాలి రావాలని ఏ ఐ యు కె ఎస్ జిల్లా అద్యక్షులు పి.కొండారెడ్డి. కోరుతున్నారు. పి.శివారెడ్డి. ఆశిరెడ్డి. రాంరెడ్డి. రాజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# తపోవన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న తపోవన్ హై స్కూల్ లో గురువారము శ్రీకృష్ణ జన్మాష్టమని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన గోకులాష్టమి వేడుకలలో చిన్నారులు కృష్ణ, రాధ మరియు గోపిక వేషధారణలతో అలరించడం జరిగింది. అదేవిధంగా ఉట్లు కొట్టే కార్యక్రమం కూడా చిన్నారులచే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు
- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో
- రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ
- మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్







**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు14:** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలు,పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు,సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు,లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అందరూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అందరు అధికారులు అందుబాటులో ఉండాలని, హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. రాత్రివేళ పర్యవేక్షించాలని డిఎంహెచ్వో కు ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ వాగుల దగ్గర భారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ఎస్. డి. సి. రాజేందర్ గౌడ్, జడ్. పి. సి. ఈ. ఓ. శైలేష్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ గేట్స్ ఎత్తడం జరిగింది

– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్



**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** వరుసగా కురుస్తున్న వర్షాలకు తోడు, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లోకి సమీప పరివాహక ప్రాంతాల నుండి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుంది. ప్రస్తుతం పెద్ద వాగు నుండి ప్రాజెక్టు లోకి వస్తున్న నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో, కోయిల్ సాగర్ ప్రాజెక్టు గేట్స్ తెరిచి, నీరు క్రిందకు వదిలారు. దీనితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్ కోరారు. గురువారం ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. వాగు సమీప ప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతులు, పశు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, వర్షాలు తగ్గే వరకు సురక్షిత ప్రాంతంలో ఉండాలి. అత్యవసరమైతేనే బయటికి రావాలని వారు కోరారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలోకి చేరిన వర్షపు నీరు





**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** కౌకుంట్ల మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో అలుగు నిండి వర్షపు నీరు ఎక్కి పరడం తో అప్పంపల్లి గ్రామ పంచాయతీ భవనం లోకి నీరు చేరింది. ఈ విషయం తెలుసుకున్న నాయకులు అధికారులు గురువారం గ్రామ పంచాయతి అధికారులను మరియూ గ్రామ సిబ్బందిని వెంటనే తాగుచేర్యలు చెప్పటలని కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి , కోరారు. కౌకుంట్ల మండల తాహసిల్దార్ సుందర్ రాజ్ ఎంపీడీఓ శివ ప్రసాద్ అలాగే ముచ్చింతల గ్రామంలో గోలసు కట్టు చెరువుల కాలువ తెగిపోవడం తో పంట పొలాల్లు నీట మునిగిపోవడంతో పంట పొలాలరైతులను అడిగి సమస్యను తెలుసుకునీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ తో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులు సూచించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజులపాటు

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలి

– రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**గద్వాల ఆగస్టు14(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం,ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి మంత్రి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ,భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని,అలాగే నిరంతర విద్యుత్ సరఫరా,త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ్ రావు వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమినోనిపల్లి గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న మన్నే వాగు






**ధన్వాడ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండల పరిధిలోని ఏమినోనిపల్లి గ్రామం లో బుధవారం రాత్రి కురిసిన వాన లకు ఏమినోనిపల్లి మన్నే వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది కలెక్టర్ ఆదేశాల మేరకు ధన్వాడ ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ సెక్రటరీ బాలస్వామి గ్రామ పంచాయతీ సిబ్బంది వెంకట్రాములు రాత్రి 12 గంటలకు వచ్చి ట్రాక్టర్ అడ్డం గా ఉంచి ధన్వాడకు వెళ్లే రహదారిని నిలిపివేశారు మంత్రోనిపల్లి గున్ముక్ల ఏమినోనిపల్లి గ్రామ ప్రజలకు ధన్వాడకు వెళ్లే ప్రయాణికులకు మరికల్ మీదుగా వేళలనీ చెప్పారు.

# వరద ప్రవాహంలో చిక్కుకున్న గొర్రెలు, కాపరులు

సహాయక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

గొర్రెలను, కాపరులను కాపాడిన రెస్క్యూ సిబ్బంది

**అడ్డాకుల, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి )** బుధవారం కురిసిన వర్షానికి మూసాపేట మండలంలోని పోల్కంపల్లి పెద్దవాగు విస్తృతంగా ప్రవహించటంతో 9 మంది గొర్రెల కాపరులు, 972 గొర్రెలు వాగులో చిక్కుకున్నాయి. ఈ విషయం గురించి గొర్రెల కాపరులు స్థానికులకు సమాచారం చేరవేయడంతో, గ్రామస్తులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పోలీసు, రెవెన్యూ యంత్రాంగానికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, అధికార యంత్రాంగం గురువారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్, తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందంగా ఏర్పడి సహాయక చర్యలు మొదలుపెట్టి 9 మంది గొర్రెల కాపరులను, 972 గొర్రెలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీస్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ యంత్రాంగం, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి గొర్రెల కాపరులు ధన్యవాదాలు తెలియజేశారు.





## చిన్నారి శృతిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు చందు మల్లేష్ కూతురు చందు శృతి నూతన ఫలా పుష్పలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి శృతిని ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రవికుమార్ గౌడ్, సర్పంచులు మాజీ నరసయ్య కర్ర రవీందర్ రెడ్డి, పూస మధు, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్ర స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి





**రాయపర్తి ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామం శివారులోశ్రీ భాగ్యలక్ష్మి కోటేక్స్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని రేవూరి వెంకన్న కుమారుడు, మరియు దామెర సురేష్ కూతురు తణ్మయి-శ్రావ్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించిన అనంతరం వెంకటేశ్వర పెల్లి గ్రామస్తులు కొన్కటి రాఘవులు కూతురు వివాహం మదురు రెడ్డి గార్డెన్స్ లో జరపగ వారిని ఆశీర్వదించి వివాహ కానుకలను అందించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి తో పాటు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లపు వెంకన్నను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం %ఒ% రోడ్డు వద్ద రైస్ మిల్లు ఓనర్ వల్లపు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి తో మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ అనిమీ రెడ్డి పూస మధు, ఉప్పని సింహాద్రి, ఎల్ల స్వామి, సంతోష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థఆసుపత్రి మెడికల్ షాప్‌పై చర్యలు తీసుకోవాలి



**తొర్రూరు, ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి) :** అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డిఎస్ వెంకన్న నాయక్ కోరారు. ఈ మేరకు పట్టణంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డిఎస్ వెంకన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాలి నొప్పితో బాధపడుతున్న తల్లి ధరంసోతు లక్ష్మిని మహబూబాబాద్ లోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చూపించానని తెలిపారు. వైద్యుడు మూడు రకాల టెస్టులు చేసి మందులు రాశాడని, ఆ మేరకు ఆసుపత్రిలోనే సిద్ధార్థ మెడికల్ షాపులో రూ. 1000 విలువ చేసే మందులు కొన్నామన్నారు. సదరు మందులపై ఇలాంటి బ్యాచ్ నెంబర్, తయారుచేసిన తేదీ ఇలాంటి వివరాలు లేకుండా ఉన్న మందులు తమకు అంటగట్టారని తెలిపారు. ఎమ్మార్పీ ధరలతో సంబంధం లేకుండా మందులు ఇచ్చారని, తగ్గించాలని కోరినప్పటికీ వినలేదన్నారు. అధిక ధరలకు మందులు ఇచ్చారని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా మరో మారు ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు, మెడికల్ దుకాణాల యాజమాన్యాలు కలిసి సిండికేట్‌గా మారి ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎం ఆర్ పి ధరలకంటే మించి ఔషధాలు విక్రయిస్తే వారి నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ దారులకు నాణ్యమైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు.

## పోగొట్టుకున్న విలువైన బ్యాగు.. గంటల వ్యవధిలో



**మరిపెడ, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** మహిళ పోగొట్టుకున్న విలువైన బ్యాగును గంటల వ్యవధిలో చేధించి తిరిగి ఆమెకు మరిపెడ పోలీసులు అందించారు. గురువారం మధ్యాహ్నం సమయంలో తాటికొండ మంజుల అనే మహిళ మరిపెడ మండలం బునహాన్ పురం గ్రామం నుండి మరిపెడ బస్ స్టేషన్‌కు చేరుకుంది. తనతో పాటు తెచ్చిన బ్యాగును కనబడక పోవడంతో,నా బ్యాగ్ పోయిందని గుర్తించి బస్ స్టేషన్‌లో చుట్టుప్రక్కల వెతుకగా కనపడకపోవడంతో మరిపెడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆబ్యాగులో 10,000 నగదు, 20,000 గల సెల్ ఫోన్, విలువైన డాక్యుమెంట్స్,క్రెడిట్ కార్డ్,డెబిట్ కార్డ్స్ ఉన్నాయని తెలిపారు. తక్షణమే స్పందించి.. పోలీస్ సిబ్బంది గంట వ్యవధిలోనే బ్యాగును గుర్తించి సదరు మహిళలకు ఆ బ్యాగు అప్పగించడం జరిగిందని మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మహిళలు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- అక్కంపేట గ్రామంలో మహిళా కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**ఆత్మకూరు, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ 20 లక్షలతో చేపట్టిన మహిళా కమ్యూనిటీ హాల్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. 32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సాధికారదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా మార్చారని, అలాగే డిజిటల్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామానికి హెల్త్ సెంటర్ మంజూరైనదని, రూ 50 లక్షల రూపాయలతో సీతారామస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు కొనుగోలు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ భారత్ సాధించిన చారిత్రాత్మక విజయం

- ప్రతి గుండెను తట్టిన ప్రధాని మోదీ సందేశమే హర్ ఘర్ తిరంగా - రాయపర్తి లోమండల బిజెపి ఆధ్వర్యంలో తిరంగా భారీ బైక్ ర్యాలీ
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్







**రాయపర్తి ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** రాయపర్తి భారత ప్రధాని నరేంద్ర మోదీ సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకపోయే లక్ష్యం తోనే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి రాయపర్తి మండల శాఖ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకి ల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో బిజెపి రాయపర్తి మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం నిరంతరం పరితపించే ప్రధాని మోదీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన చారిత్రాత్మకమైన విజయం భవిష్యత్ తరాలకు స్పూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్లకొండ రవి బిజెపి జిల్లా నాయకులు గద్దం నరేందర్ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్ మందపురి రాజు యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ బిజెపి సీనియర్ నాయకులు మైస మహేందర్ బిజెపి మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు బద్రు మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్ యువమోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు గారే అశోక్ బిజెపి మండల నాయకులు మెరుగు శీను సోడియ సురేష్ రాసాల రాకేష్ వెంకటేష్ కరుణాకర్ సంతోష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన నీరు : రైతులకు శాపంగా మారింది



**నెక్కొండ ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి రైతుల పాలిట శాపంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ అండర్ బ్రిడ్జిలో నీరు అధికంగా నిలిచిపోవడంతో స్థానిక రైతులకు తీవ్ర సమస్యలను సృష్టిస్తోంది. కొత్త నిర్మాణం అయినప్పటికీ నీరు బయటికి వెళ్లేందుకు సరైన మార్గాలు లేకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణం.ప్రతిరోజూ వ్యవసాయ పనుల కోసం ఈ మార్గంలో వెళ్లే రైతులు, తమ ప్రాణాలను పణంగా పెట్టి ఈ ప్రమాదకరమైన నీటిని దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య కారణంగా ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు తాజాగా ఒక తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గుండ్రపల్లి గ్రామానికి చెందిన రైతు బైరు ఎల్లయ్య, తన ఎద్దులను అండర్ బ్రిడ్జి గుండా పొలానికి తీసుకెళ్లే క్రమంలో, నీటిలో చిక్కుకుని ఒక ఎద్దు దురదృష్ట వశాత్తు ప్రాణాలు కోల్పోయింది. అండర్ బ్రిడ్జిలో నీటి లోతు ఎక్కువగా ఉండటంతో, నీటి ప్రవాహానికి తట్టుకోలేక ఎద్దు మునిగి చనిపోయింది. ఈ సంఘటనతో కన్నీరుమున్నీ రుగా విలపిస్తున్న రైతు ఎల్లయ్యను చూసి గ్రామస్తులు సైతం చలించిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టినా ఎద్దును కాపాడలేకపోయారు. ఈ అండర్ బ్రిడ్జి సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, నీరు నిలవకుండా ఉండటానికి సరైన మార్గాలను ఏర్పాటు చేయాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని, రైతులకు సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్యకర్తలను గెలిపించడమే ఝాన్సీ యశస్వినిరెడ్డి లక్ష్యం



**తొర్రూరు, ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా చేయడమే ఝాన్సీ యశస్విని రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు నాయకులను ఝాన్సీ యశస్విని రెడ్డిలు గుర్తిస్తారని అన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లో తీసుకుపోయి ప్రచారం చేయాలని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఎలా గెలిపించారో రాబోయే ఎన్నికల్లో వారు కష్టపడి కార్యకర్తలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసమే నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలందించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఝాన్సీ యశస్విని రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ జెండాకు అండగా ఉన్నారని, పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. పాలకుర్తిలో 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన వ్యక్తులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ కోసం ఎంతమంది బలైన కాంగ్రెస్ పార్టీ గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిందన్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చి లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాదని అన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎస్టి సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, గోపి నాయక్, సురేందర్ నాయక్, పరశురాములు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





**మరిపెడ, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో గురువారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోత్ రామచంద్రనాయక్ అక్కడ ఉన్న చెత్తాచెదారం ను శుభ్రం చేసి ప్రజలకు "పరిశుభ్రతే ప్రగతి" అనే సందేశాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సేవ, గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తోంది.గ్రామాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ముందుకు రావాలి.పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, మనందరి సంయుక్త కర్తవ్యం" అన్నారు."పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం, పచ్చదనం పెంపు కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నాం అని అన్నారు.రాబోయే తరాల కోసం స్వచ్ఛమైన గాలి,తాగునీటి వనరులు,ప్రకృతి సంపదలను కాపాడటం మనందరి ధర్మం"అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,మండల స్థాయి ప్రజాప్రతినిధులు,యువజన సంఘాలు,మహిళా సంఘాలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

విషాదంలో కుటుంబ సభ్యులు-ఎస్సై రాజేందర్



**రాయపర్తి, ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** గుర్తు తెలియని వాహనం డి కొని యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోనీ మురిపిరాల %ఒ% రోడ్డు శివారు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563పై గురువారం తెల్లారుజా మున చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెరిక వేడు గ్రామానికి చెందిన గాదెఆంజనేయులు(28)కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో బిర్యాని సెంటర్లో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నడు.బోనాల పండుగ నిమిత్తం స్వగ్రామం అయినా పెరిక వేడ్ కు ఈనెల 13న బుధవారం రోజు న వచ్చి రాయపర్తి లోఫ్యాన్ రిపేరు చేయించుకొని వస్తానని తన భార్యతో చెప్పి అనంతరం పల్సర్ బైక్ పై తన స్నేహితునితో కలిసి బిర్యాని తినడం కోసం మైలారం శివారు లోని దాబా కు వెళ్లారు అని అనంతరం రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని వర్ధన్నపేటకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.మృతుని భార్య గాదె జ్యోతి (25) పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## వాగులో గల్లంతైన ఆశావర్కర్ - మృతదేహంగా లభ్యం


**వెంకటాపురం ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహిళ బుధవారం సాయంత్రం పాలెం వాగులో కొట్టుకుపోవడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది. మండల అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇర్ప లక్ష్మి(60) ఆశా వర్కర్‌గా పనిచేస్తుంది. తన కుమారుడు రమేష్ ఆవులను మేపడానికి లక్ష్మీపురం నుండి మోట్లగూడెం గ్రామానికి పాలెంవాగు దాటి వెళ్ళాడు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాలెంవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో కుమారుడు ఒంటరిగా వెళ్ళాడు అనే విషయం తెలుసుకున్న లక్ష్మి తోడుగా ఎవరూ లేకుండా కొంత సమయం తర్వాత అతని వెనక వెళ్లడం జరిగింది.ఉధృతంగా ప్రవహిస్తున్న పాలెంవాగు ప్రవాహానికి లక్ష్మి గల్లంతయింది.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పాలెంవాగులో గాలించగా గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో లక్ష్మి మృతదేహంగా లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై స్థానిక తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు,ఆర్ఐ మల్లయ్య సంయుక్తంగా విచారణ చేపట్టడం జరిగింది.

## శిథిలావస్థలో పశువైద్యశాల ఇబ్బంది పడుతున్న పాడి రైతులు




**కొత్తగూడ ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** మహబూబా జిల్లా కొత్తగూడ మండలంలో సంబంధిత పశు వైద్య అధికారుల ప్రకారం 28763 వేలు పశువుల 35763 మేకలు -గొర్లు ఉన్నవి పశువైద్యశాల డాక్టర్ ఒక్కరే ఉన్నారు. ఉన్న ఒక అటెండర్ డిప్టేషన్‌పై గూడూర్‌కి వెళ్లారు. మండలంలో ఓటాయిలో ఉపకేంద్రం - అసిస్టెంట్ ఒక్కరే ఉన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణం1963లో చేశారు. నాటినుండి నేటి వరకు పశువైద్యశాలను పట్టించుకునే వారు కరువాయే.... పశు వైద్యశాల బిల్డింగ్ శిథిలావస్థకు చేరడంతో డాక్టర్ తో పాటు పశువైద్యశాలకు వచ్చే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పశువైద్యశాలను పట్టించుకోని నూతన బిల్డింగ్ మంజూరు ఇప్పించాలని ప్రభుత్వాన్ని సంబంధిత ప్రజలు కోరుకుంటున్నారు. వైద్యశాలకు స్టాఫ్ కూడా ఇవ్వాలని జిల్లా అధికారులను కోరుకుంటున్నారు.

## దేవస్థాన ఆవరణలో షాపుల నిర్వహణకు టెండర్లు



**కాళేశ్వరం, ఆగస్టు 14, ప్రజాజ్యోతి :** కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వివిధ షాపుల నిర్వహణ లైసెన్స్ హక్కుల పొందుటకు ఇ- టెండర్ మరియు సీల్డ్ టెండర్ తో పాటు బహిరంగ వేలము దేవస్థాన కార్యాలయంలో కార్య నిర్వహణాధికారి మహేష్ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. రెండవ సారీ ఆరు టెండర్ల లో భక్తుల పాదరక్షలు బ్యాగులు లగేజీ భద్రపరచు హక్కునకు రెండు లక్షల రూపాయలు, స్వామి వార్ల ఫోటోలు, చరిత్ర పుస్తకములు అమ్ముకొనుటకు మూడు లక్షల రెండు వేల రూపాయలు అదనంగా పాటద్వారా వచ్చినవట్లు ఈవో తెలిపారు. మిగతా నాలుగు టెండర్లు సరియైన పాట దారులు రానందున వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.గురువారం నిర్వహించిన టెండర్ల ద్వారా దేవస్థానమునకు ఐదు లక్షల రెండు వేల రూపాయల ఆదాయము సమాకూర్చినట్లు ఈవో మహేష్ తెలిపారు, ఈ టెండర్లుకు పర్యవేక్షణ అధికారి బిల్లా శ్రీనివాస్, టెండర్ దారులు పాల్గొన్నారు.

## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసిన పల్లపు బుద్ధుడు

చిట్యాల ఆగస్టు 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో బెంగళూరు కేంద్రంలో 15 రోజులపాటు జరిగిన టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాంను నల్గొండ జిల్లా ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కోర్సును





సంస్థ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ గురూ జీ పై అచంచలమైన విశ్వాసంతో పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ శిక్షణలో గురూజీ, స్వాముల మార్గదర్శకత్వంలో సుదర్శన్ క్రియ, యోగా, ధ్యానం సంబంధిత అన్ని సర్టిఫికెట్లు, మాన్యువల్స్‌ను స్వీకరించారు. “ఈ కోర్సు నా జీవితంలో మరో జన్మ లాంటి పునరావృతం.... ఇంత గొప్ప అనుభవం ఎప్పుడూ చూడలేదు, చేయలేదు. మొదటిసారిగా నాకు అపారమైన ఉత్సాహం, విశ్వాసాన్ని కలిగించింది. నా జీవితానికి మలుపు తిప్పిన కోర్సు ఇది” అని పల్లపు బుద్ధుడు తెలిపారు. మా ప్రాంతంలోని ప్రతి ఇంటికి హర్ ఘర్ ధ్యాన్ మాదిరిగా హర్ ఘర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమం చేరేలా పనిచేయడం, ప్రతి ఒక్కరికి శాంతి, ఆనందం, ఆరోగ్యం పంచడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందించిన గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పేదలకు వరం సీఎం సహాయనిది

**ముగ్గురికి చెక్కులు పంపిణీ చేసిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

మస్తాన్ నారాయణపురం, ఆగస్టు 14, (ప్రజాజ్యోతి) :
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందే ఆర్థిక సహాయం పేదల ఆరోగ్యానికి ఎంతో సహాయపడుతున్నదని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం పలువురికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలు అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్సలు చేయించుకున్న తర్వాత ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే ఆర్థిక సహాయంతో కొంత ఉపశమనం లభిస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా తమ వద్దకు ప్రభుత్వం నుంచి కావలసిన ఏ పనులనైనా చేయించుకోవచ్చునని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య యాదవ్, కొరిమిద్ద శ్రీనివాస్, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, గొల్లూరి సత్యనారాయణ, కొప్పు సుధాకర్, పాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మండల అభివృద్ధి పరిషత్ అధికారి

వలిగొండ ఆగస్టు 14 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం రెడ్ల రేపాక గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణాలను గురువారం మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**అఖిలపక్షం కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం**



ఆలేరు, ఆగష్టు 14(ప్రజా జ్యోతి):
ప్రజల అవసరాల దృష్ట ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అఖిలపక్షం కమిటీ కన్వీనర్ పసుపునర్ వీరేశం అన్నారు. గురువారం ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం, మున్సిపాలిటీ అయిన ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పసుపునూరి వీరేశం ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ సవరణలు, కొత్త కార్డు కోసం ప్రజలు జనగామ, భువనగిరికి వెళ్లాల్సి వస్తోందని, దీంతో డబ్బు, సమయం వృథా అవుతున్నదని తెలిపారు. వెంటనే ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారీ వర్షాల భద్రత పై వీడియో కాన్ఫిడెన్స్

**వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**ప్రజలను అప్రమత్తం చేయాలి.... జిల్లా కేంద్రాలలో కంట్రోల్ టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలి**

**వర్షాలు కురుస్తున్నందున రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భారీ వర్షాలపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్**

**జిల్లాలో వర్షాల కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు**

**వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉంది**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ఆగస్టు 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):
నల్గొండ జిల్లాలో వర్షాల కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదని, మూసి ప్రాజెక్టు గేట్లు ఎత్తిన కారణంగా జిల్లాలోని కేతేపల్లి, శాలిగౌరారం మండలాల్లోని ప్రభావిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేశారు. భారీ వర్షాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత



జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలోని పరిస్థితులను జిల్లా కలెక్టర్ మంత్రికి తెలియజేస్తూ మూసి ప్రాజెక్ట్ 15 గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలడం జరిగిందని దీనివల్ల భీమారం లో లెవెల్ కాజ్ వే బ్రిడ్జి పై నీరు పొంగి ప్రవహిస్తున్నందున అక్కడ ప్రజలు బ్రిడ్జిని దాటి వెళ్లే సాహసం చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాక్టర్లను అడ్డంగా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు లేని కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించే విషయం పై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు రెవెన్యూ శాఖ మంత్రి స్పందిస్తూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కనిష్ట స్థాయిలో నీటిని విడుదల చేయాలని, ఒకే సారి ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే కాలువ తెగిపోయేందుకు ఆస్కారం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నీటి నియంత్రణ చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వర్షాల పై సమీక్షిస్తూ మరో రెండు, మూడు రోజులపాటు భారీ వర్షాలు రానున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సమస్యలుంటే కంట్రోల్ రూమ్ లోని టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 425 1442 కు తెలియజేయాలని కోరారు. లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేకించి లో లెవెల్ కాజ్ వే ల వద్ద ప్రజలు దాటి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వర్షాలు కురుస్తున్నందున రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడ తాగునీటి పైప్ లైన్ లీకేజీ వంటివి ఏర్పడకుండా చూడాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ ఘాతం వల్ల పశువులు చనిపోకుండా, పొలాల వైపుకు పశువులు రాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను వంగిపోయిన స్తంభాలు, వేలాడుతున్న వైర్లు ఉండకూడదని, ఉంటే వెంటనే వాటిని



సరి చేయాలని, విద్యుత్ అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి 24 గంటలు అందుబాటులో ఉండాలని, వర్షాలు తగ్గిన తర్వాత సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ అధికారితో పాటు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య లోపం లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో ముఖ్యమైన శాఖల అధికారులు వారి సిబ్బందికి విధులను ఏర్పాటు చేసి డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద ప్రజలు దాటకుండా పోలీస్ సిబ్బందితో పాటు, పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాల కారణంగా ఎక్కడ ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన రెండు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో అనుకున్న దానికంటే ఎక్కువ వర్షం కురిసిందని, ఈరోజు, తిరిగి ఈ నెల 15 న కొన్ని జిల్లాలలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను ఎలాంటి నిధుల కొరతలేదని, ప్రతి జిల్లాకు కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఎక్కడైనా వర్షాల వల్ల రోడ్లు, విద్యుత్తు వంటి వాటికి అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించాలని, అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అవసరమైనచోట ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ టీములు సిద్ధం చేసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు గురికాకుండా చూడాలని,లో లెవల్ కాజ్ వే ల వద్ద పోలీసు, ఇతర సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల వారీగా తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ప్రొద్దుటూరు మూసీ వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

వలిగొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)
పొద్దుటూరు గ్రామం నుండి వర్కట్పల్లి గ్రామానికి వెళ్లే మూసి వంతెన పై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని



సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం ప్రొద్దుటూరు గ్రామంలో మూసి వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ,పాలకులు మారిన ప్రొద్దుటూరు మూసీ నదిపై బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని దీంతో ఈ మూసి నదిపై నుండి గ్రామంలోని అనేకమంది నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో పరిశ్రమల్లో పని చేసేవారు ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటారని అదేవిధంగా మూసి పక్కన గల పంట పొలాలకు నిత్యం రాకపోకలు కొనసాగించడానికి వెళ్తుంటారని వారితోపాటు చౌటుప్పల్ మరియు పోచంపల్లి ప్రాంతాల్లో వివిధ పనుల నిమిత్తం వెళ్లే అనేకమంది ప్రయాణికులు అకాల వర్షాలు వచ్చినప్పుడు మూసి పై నుండి నీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు కొనసాగించడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయంలో వారు వలిగొండ మీదుగా సుమారు 25-నుండి 30 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని వెంటనే ఈ మూసి వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో అనేక ప్రభుత్వాలు,పాలకులు అధికారాన్ని చేపట్టిన నూతన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని ప్రస్తుత ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎదుల్లగూడెం రైల్వే బ్రిడ్జి భారీ వర్షాలు వచ్చినప్పుడు పూర్తిగా నిండిపోయి ప్రయాణికులు ఆ మార్గం ద్వారా ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది జరుగుతుందని అండర్పాస్ నిర్మాణం చేపట్టిన మార్గం సక్రమంగా లేకపోవడంతో ఏదుళ్ళగూడెం, పొద్దుటూరు గ్రామాలకు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించాలని మార్గాన్ని ప్రయాణికులకు అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, శాఖ కార్యదర్శి వలస లింగం,నాయకులు పలుసం బాలయ్య,బత్తుల నరసింహ, భూమి బాలశంకర్,బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, దండు వేణు, ధనుంజయ, నరసింహ,ముత్తయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ఆలేరు, ఆగష్టు 14(ప్రజా జ్యోతి):
స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆలేరు పట్టణంలోని జాతీయ




రహదారిపై హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రైల్వే గేట్ నుండి బస్టాండ్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేవారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇప్పుడు ప్రతి పౌరుడు హర్ ఘర్ తిరంగా ద్వారా జెండాను ఆవిష్కరిస్తున్నారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడంతో పాటు వారి విగ్రహాలను శుద్ధి చేయాలి అన్నారు. భిన్న మతాలు, భిన్న కులాలు ఉన్న దేశంలో భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.
ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కోకన్వీనర్ కామిటికారి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దశరథ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డెమన్ నరేందర్, భోగ శ్రీనివాస్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు ఏలగల వెంకటేష్, శేషత్వ అమరేందర్, నాయకులు సుభాష్, బైర్ మహేందర్, వడ్డేపల్లి కిషన్, పంపరి లక్ష్మీనారాయణ, కళ్లెపు యాదగిరి, ఐలి సందీప్, ద్వారపు రమణ, పూల హనుమంత్, గాజుల సారయ్య, కృష్ణమూర్తి, సుక్కరాజు, గడ్డం సందీప్, కోళ్ల సందీప్, గిరిపోయిన పరుశు రాములు, శ్రావణ్ కుమార్, రవితేజ, భరత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి...!

**సరిపడా మందులతో సిబ్బంది సంసిద్ధులు కావాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

### దామరచర్ల పిహెచ్సి ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ):
నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడితే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని, వైద్యులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లు,మందుల స్టాక్, ఆపరేషన్ థియేటర్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులతోపాటు, ప్రజలు పాము తేలుకాటు వంటి వాటికి గురై ఆస్పత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించేందుకు యాంటీ వీనం, ఇతర మందులు ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎన్ని మందులు అందుబాటులో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. మండలంలో లోతట్టు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందువలన సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉందని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, ప్రాథమిక వైద్యానికి కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు సరిపడా మందులతో ఇబ్బంది గా ఉండాలని కోరారు. పీహెచ్సీ పరిధిలోని పాఠశాలలను ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా జి ఈ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయాలని ఆదేశించారు. వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మండల వైద్యాధికారి నాగేశ్వరరావు, తహసిల్దార్ జవహర్ లాల్, డిటి సైదులు తదితరులు ఉన్నారు.

## అత్యవసర సమయంలో 100కు డయల్ చేయండి

**మహిళా పోలీస్ స్టేషన్ సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య**

భువనగిరి,ఆగస్ట్ 14(ప్రజాజ్యోతి)
మహిళలు అత్యవసర సమయంలో 100 నెంబర్ కు డయల్ చేయాలని ఉమెన్ పి ఎస్, ఇన్స్పెక్టర్ అర్జునయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో మహిళలకు, భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాలలో,అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని,అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అపరిచిత వ్యక్తుల నుంచి తిరుబండారాలు ఏది ఇచ్చినా కూడా తీసుకోకూడదని,ఎవరైనా చెడుగా ప్రవర్తించిన 100కు డయల్ చేయాలని సూచించారు. విద్యార్థినీలను ఎవరైనా ఆకతాయిలాలు వేధిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ,ఉమెన్ ఎస్సై అండాలు, ఏఎస్ఐ రాములు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి,కానిస్టేబుల్ హరీష్ ఉమెన్ కానిస్టేబుల్స్ తిరుపతమ్మ, రజితలు పాల్గొన్నారు.

# హసకోతుర్‌లో శాదికనాకు భూమిపూజ



**కమ్మర్‌పల్లి ఆగస్టు 14,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం హసకోతుర్ గ్రామంలో %ాణఖీ% నిధుల నుండి జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయలతో ముస్లిం శాదికానకు కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఇట్టి నిధులు మంజూరి కి కృషి చేసిన ముత్యాల సునీల్ రెడ్డి కి ముస్లిం సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి. కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ రఫీ,, గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు గోపిడి లింగారెడ్డి,కుందేటి శ్రీనివాస్, మోహన్ నాయక్,ఏనుగు రాజేశ్వర్ ఏనుగు మనోహర్, ఎడ్ల శ్రీకాంత్, పెద్ది సృజను, మండపల్లి మహేందర్, మోదిని శ్రీధర్, రాజేందర్ వేముల రవి, కాంగ్రెస్ నాయకులు మరియు ముస్లిం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌నగర్ తండాలో డెంగ్యూ మలేరియా గుర్తింపు హెల్త్ క్యాంప్




**కమ్మర్‌పల్లి ఆగస్టు14 ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలంలోని అమీర్ నగర్ బిల్యా నాయక్ తండాలో గురువారం డెంగ్యూ, మలేరియా కేసుల గుర్తింపు కోసం ప్రత్యేక హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ స్పందన ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల లక్షణాలపై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, గ్రామస్తులకు శుభ్రమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత,దోమల నివారణ చర్యల ప్రాముఖ్యతను వైద్యులు వివరించారు.క్యాంప్‌లో పలువురు గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,ఆశ వర్కర్లు తాండ ప్రజలు పాల్గొన్నారు,ఈ కార్యక్రమం లో హెచ్‌ఈఓ, సత్యనారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఏ ఎన్ ఎం అమృత, ఆశ వర్కర్స్ సుజాత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై ముత్యాల రమ



**ఎడపల్లి ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి)** మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ అన్నారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు, అలాగే వాతావరణ కేంద్రం సూచన ప్రకారంగా 72 గంటల పాటు భారీ వర్షాలు ఉన్నందున, గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు యువకులు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. పురాతన నివాసపు ఇండ్లలో ఉండకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో బాగ%శీ%గా ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా ఉన్నట్లయితే అందులో ఉండేందుకు స్థానిక గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సంబంధిత అధికారులు అవకాశాలు కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. భారీగా వర్షాలు కురిసినట్లయితే చిన్నారులు యువకులు పెద్దలు పురాతన ఇండ్ల వద్ద కానీ చెట్ల కింద నిలబడకూడదన్నారు. ఏది ఏమైనప్పటికీ వర్షాలు బాగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ముత్యాల రమ సూచించారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**ఎడపల్లి ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా-ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల బీజేవైఎం అధ్యక్షులు మోస్రా సాయి ఆధ్వర్యంలో తీరంగా ర్యాలీ నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి మంగల్ పహాడ్ ఎక్స్ రోడ్ వరకు సుమారు100 మీటర్ల పొడవుతో కూడిన జాతీయ జెండాను పాఠశాలల బాల బాలికలు నాయకులు చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిగిగా హర్ ఘర్ తిరంగా జిల్లా కో కన్వీనర్ కందగట్ల రాంచందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో సుభిక్ష పరిపాలన కొనసాగుతుందన్నారు. ఆగస్టు15న ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బట్టు రాజు, మండల కార్యదర్శి రాకేష్, శక్తి కేంద్ర ఇంచార్జ్ సాయి చంద్ర, బూత్ అధ్యక్షులు సుధాకర్, కంజరి ప్రదీప్,అరుణ్, వేణు, శివచైతన్య,ద్యాకం సాయిలు, ప్యాట గంగాధర్, నిశాంత్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను

# సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి






**ఎడపల్లి ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి)** ప్రవాస భారతీయులు చేస్తున్న స్వచ్ఛంద సేవలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కొనియాడారు. ఎడపల్లి మండలం అంబం(వై)గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ప్రవాస భారతీయులు పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు టైలు, క్రీడాదుస్తులు, బ్యాగులు, షూస్, బెల్ట్లు,సుమారు 95000 రూపాయలు విలువగల వస్తువులను పాఠశాల బాల బాలికలకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ బాల బాలికలకు వస్తువులను అందజేశారు . ప్రవాస భారతీయులు, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా వస్తువులను అందించేందుకు ముందుకు వచ్చిన కే రాహుల్, జి అజయ్, ధర్మవేర్ , నిఖిల్, రేఖ లైన్స్ క్లబ్ హైదరాబాద్ వారిని ఆయన అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు భరద్వాజ విద్యార్థులకు ఐడి కార్డులు డొనేట్ చేశారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్పను స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రవాస భారతీయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి శివ లింగ్ గాలప్ప, ప్రధానోపాధ్యాయులు సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మా ఇండ్లలోకి వెళ్లడానికి దారి చూపెట్టండి సార్లు





**సిరికొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలంలోని పోత్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో మాంగ్య నాయక్ తండాలో ఒక్క ఎనిమిది కుటుంబాలకు వారి ఇంటిలోనికి వెళ్లడానికి దారి లేదు. దారి కొరకు 9 -1- 2018 సంవత్సరంలో 8 కుటుంబాలకు చెందినవారు, వీరి ముందు ఉన్న వారు మాలవత్ రవి, దారావత్ చంద్రు వీరి పొలంలో నుండి దారి ఇవ్వడానికి ఎనిమిది కుటుంబాల వారి నుండి 25 వేల రూపాయలు తీసుకొని ఒప్పంద పత్రం రాసుకుని దారి ఇచ్చారు. ఇదంతా అప్పటి తహసిల్దార్ వీర్ సింగ్ సమక్షంలో జరిగింది. మాలవతి రవికి తాసిల్దార్ వీర్ సింగ్ 25 వేల రూపాయలు ఇచ్చి మాలవత్ రవి, ధారావత్ చంద్రు మీరు ఇద్దరు తీసుకోవాలని రవికి ఇవ్వడం జరిగింది.ఎవరైనా గొడవలకు దిగినట్లయితే ఈ డబ్బులను ఇక్కడున్న మీ దేవస్థానానికి ఇస్తానని వారిని గద్దించారు. అప్పటి పోత్నూర్ సర్పంచ్ సిరి నర్సయ్య సమక్షంలో తాసిల్దార్ వారికి రోడ్డున ఏర్పాటు చేసి ఇచ్చారు. అనంతరం ఒప్పందం ప్రకారం ఎనిమిది కుటుంబాల వారు 1లక్ష 50 వేల రూపాయలతో రోడ్డును నిర్మించుకున్నారు. వీర్ సింగ్ తహసిల్దార్ బదిలీ పై వెళ్ళగానే ఒక రెండు సంవత్సరాల తర్వాత డబ్బులు ముట్టలేవని రెండవ వ్యక్తి ధారావత్ చంద్రు రాత్రికి రాత్రి జెసిబి తో పోసిన మొరం రోడ్డును తవ్వించేశారు. అప్పటినుండి ఇప్పటివరకు రోడ్డు లేక పొలం గడ్డపై వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బంజర పెద్దలు చెప్పిన వారు వినడం లేదు, అధికారులకు చెప్పిన వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఎనిమిది కుటుంబాలలో ఒక వ్యక్తి వారం క్రితం చనిపోతే అంతక్రియల కొరకు పొలం వెంబడి బురదలో నడుచుకుంటూ వెళ్లారు. వచ్చిన బంధువులు కూడా పొలం గట్టు పై నడిచి కొందరు పడిపోయారు. వర్షాకాలంలో చీకట్లో వెళ్లడానికి జంకుతున్నామని, గట్టుపై వెళుతుంటే ఎక్కడ పడిపోతామో తెలియని పరిస్థితి ఉందని వారు ఎదుర్కొంటున్న సమస్య గురించి వివరించారు. లక్షలు పెట్టి ట్రాక్టర్, బైకులు కొనుక్కొని రోడ్డుకు వెళ్లలేని పరిస్థితి అయ్యిందని వారి గోడునువెళ్ళబోసుకున్నారు. గతంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఉన్న సమయంలో ఎన్నిసార్లు విన్నవించుకున్న చేద్దామని చెప్పారు తప్ప ఇంతవరకు ఎవరు చేయలేదు. ఇప్పుడు రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న భూపతిరెడ్డి మాపై కనికరం చూపి మమ్మల్ని ఆదరించి మాకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని మీడియా ముందు వారి గోడును వెల్లబోసుకున్నారు. ఎలక్షన్ సమయంలో అన్ని పార్టీల వారు వచ్చి మాకు ఓటేయాలని చెపుతారు. కానీ ఏ ఒక్క పార్టీవారు మాపై కనికరిస్తలేరు దారి లేక శవాలను బురదలో ఎత్తకపోతున్నామని తెలిసికూడా ఒక్కరు స్పందించలేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీకి టెక్స్ కడుతున్నాము రోడ్డు లేదు మురికి కాలువ లేదు. పంచాయతీ సెక్రెటరీ ఎన్నిసార్లు విన్నవించుకున్న సమస్య పరిష్కారం చేయడం లేదని వారు ఆవేదన చెందారు.

**పంచాయతీ సెక్రెటరీ బోడ అనిల్ వివరణ**

పోత్నూర్ తండాలో రోడ్డు సమస్య ఉంది వాస్తవమే అక్కడ దాదాపు గ్రామపంచాయతీ ఏర్పడ్డ నుండి నివాస గృహాలు ఉంటున్నాయి. హౌస్ టాక్స్ కూడా వారు చెల్లిస్తున్నారు. గత 20 20 సంవత్సరాల క్రితం ప్రైవేట్ వ్యక్తుల భూమి సమస్య ఇద్దరు మధ్యన ఒప్పందం లోపం వల్ల గవర్నమెంట్ ప్రకారం ఇచ్చిన డబ్బులను సమానంగా తీసుకోకపోవడం వల్ల ఒకరే తీసుకోవడం వల్ల సమస్య తలెత్తిందని అన్నారు. రోడ్డు సమస్య విషయంలో నా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన విధంగా న్యాయం చేసే విధంగా వారికి గ్రామపంచాయతీ తరపున అండగా ఉంటామని అన్నారు. గ్రామ అధికారులు, మండల అధికారులు, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి దారి విషయంలో మాపై దృష్టిఉంచి నడవడానికి దారి ఏర్పాటు చేయుచుటకు కృషి చేయాలని వారు అధికారులను వేడుకున్నారు.

# ప్రజలతో మమేకమైన నాయకులు!

– పరి శుభ్రతలో చొరవ తీసుకుంటున్న వైస్ చైర్మన్ యమ రాములు!





**బీర్కూర్ ఆగస్టు 14 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం కేంద్రంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ సర్పంచుల పదవి కాలం ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నా అరకొర వసతులతో కార్యదర్శులు పనులు చేపడుతున్నప్పటికీ అనుకున్న పనులు జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గ్రామాలలో మురికి నీరు ఆగి దోమలతో దుర్గంధం వెదజల్లడముతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందన్నారు పాఠశాలకు అతి సమీపంలో మురికి నీరు నిలవడం కలవట్లలో చెత్తాచెదారం ప్లాస్టిక్ తో నిండిపోవడంతో, స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యమ రాములు ముందుకు వచ్చి గ్రామపంచాయతీ సిబ్బందితో రోడ్ల పైన నిలిచిన నీరు కలవట్లలో ఉన్న చెత్తని తీయించారు. అక్కడ ఉన్న గ్రామస్తులు కొంతమంది ఆయనను నాయకుడు అంటే ఇలా ఉండాలి అని ప్రశంసించారు.

# పేదల కడుపు నింపడానికే కాంగ్రెస్ ప్రభుత్వం

– గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి



**రాజంపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ గురువారం ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తూ ఆయన మాట్లాడుతూ, "పేదల కడుపు నింపడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. గత బీఆర్ఎస్ పాలనలో ఇవ్వని రేషన్ కార్డులు, ఇప్పుడు మేము మంజూరు చేసి పేదవాడి ఇంటి గిన్నె నింపుతున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఎంపీఓ రఘురాం, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ వార్డ్ నెంబర్ ఇమ్రాన్ అలీ, మాజీ గ్రామ ఉపాధ్యక్షులు మేకల నరసింహులు, మాజీ వార్డ్ నెంబర్ సాయిబాబా, మండల అధ్యక్షులు జమీల్, మైనారిటీ నాయకులు, బీసీ నాయకులు తౌడంగల్, సిద్ధ రాములు, రహమత్, శివాయపల్లి గ్రామ అధ్యక్షులు ఆనంద్ రావు, రాజిరెడ్డి, దొబ్బల దుర్గం, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు దొబ్బల భీమయ్య, కొలుపుల బాలరాజు, గ్యార బాలయ్య, బీసీ నాయకులు పుట్ట గణేష్, దొబ్బల సుగుణ, మోతే పోశవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో బీజేపీ తిరంగా ర్యాలీ విశ్వగురువైపు భారత్



**రాజంపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ, "ఎన్నో త్యాగాల పునాదులపై సాధించుకున్న భారత స్వాతంత్రం, నేటి పోటీ ప్రపంచంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అన్ని దేశాలను వెనక్కి నెడుతూ విశ్వగురువుగా వెలుగొందుతోంది. రాబోయే రోజుల్లో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి, వికసిత దేశంగా పరిగెత్తుతుంది" అని అన్నారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మాచారెడ్డి ఆగస్టు 14.(ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు గురువారం మాచారెడ్డి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో భాగంగా మాచారెడ్డి మండల అధ్యక్షులు బుస సురేష్ మాట్లాడుతూ 79 స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆపరేషన్ సింధు విజయాన్ని చిహ్నంగా దేశ సైనికుల పరక్రమంపై గర్వంతో ప్రతి ఒకరు మన ఇంటి పైన జాతీయ పథకాన్ని ఎగురవేదం మన దేశభక్తిని చాటుకుందాం అని పేర్కొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పొన్నాల వెంకటరెడ్డి, కిషన్, నర్సింలు,భరత్. ప్రభాకర్ .బాల్ చంద్రం, చంద్ర గౌడ్, ఓదెలు, రమేష్, నరేష్,కళ్యాణ్, వినోద్, ప్రశాంత్ గౌడ్,రవి రాహుల్ మరియు దేశభక్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ వర్షాల హెచ్చరిక

– ముందస్తు చర్యలు తీసుకోవాలి: బీజేపీ వినతి



**రాజంపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో శుక్రవారం, శనివారం రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో, రాజంపేట మండల పరిధిలో బుధవారం, గురువారం కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, బావులు నిండిపోయి. శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజంపేట మండల తహసీల్దార్ జానకి కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో మండలంలోని గ్రామాలలో చెరువులు నిండిపోవడంతో అలుగులు పొంగిపొర్లే ముందు చెరువులు, అలుగులు, తూముల వద్ద తక్షణ మరమ్మతులు చేపట్టాలని, అలాగే మండలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సీఐ సంపత్ కుమార్




**రాజంపేట ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** రాబోయే 2-3 రోజులలో వర్ష సూచన ఉన్నందున ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని బిక్కనూర్ సీఐ సంపత్ కుమార్ ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వాగులు%-%వంకలు, చెరువులు, కుంటలు, జలాశయాల వద్దకు వెళ్లకూడదని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు విద్యుత్ తీగలు పడివున్నా ప్రమాదం జరుగే అవకాశం ఉండటంతో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పురాతన కట్టడాలు, గోడలు వర్ష తాకిడితో కూలే ప్రమాదం ఉన్నందున వాటి వద్దకు వెళ్లకూడదని హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతి తలెత్తిన వెంటనే పోలీసు సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజంపేట మండలంలోని రెవెన్యూ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, ప్రజా రవాణా, నీటిపారుదల తదితర విభాగాలతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712686153 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటు గద్దెను కూల్చివేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

– డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**గజ్వేల్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి** గజ్వేల్ లోని ఐఓసీ దగ్గర డివైడర్ పై భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్ఠ కోసం ఏర్పాటుచేసిన గద్దెను కూల్చివేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని గురువారం నాడు ఒక ప్రకటనలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం నూనూలు మీసాల వయసులోనే దేశద్రోహులకు వ్యతిరేకంగా కొట్లాడిన నికార్సైన ఉద్యమకారుడు కామ్రేడ్ భగత్ సింగ్ .ఆయన విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను కూల్చి చేయడం ఒక పిరికిపంద చర్య.వారికి నిజంగా భగత్ సింగ్ గురించి అవగాహన లేకుండ ఉన్నవారై ఉంటారు. భగత్ సింగ్ అంటేనే ఉద్యమానికి ,చైతన్యానికి నికార్సైన ఉద్యమ పతాక.అటువంటి వారి పైన మీ యొక్క దుందుడుగు చర్యలు సభ్య సమాజం ఏ మాత్రం క్షమించదు వెంటనే అధికారి యంత్రాంగం కూల్చివేసిన వారిపై చట్టరిత చర్య తీసుకొని మహోన్నత ఉద్యమ సిఖర నిర్మాత కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహ నిర్మాణం కోసం గద్దెను పునర్మించాలని డిబిఎఫ్ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

## 3 రకాల పప్పులతో 10 అడుగుల భారీ మువ్వన్నెల జెండా

– చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

– ఎ తల్లి నినుకన్నదో ఆ తల్లినే కన్న భూమిగొప్పది



**గజ్వేల్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి** 79వ స్వాతంత్ర దినోత్సవం శుభ సందర్బంగా వినూతన ఆలోచనతో 3రకాల పప్పు ధాన్యాలను ఉపయోగించి రేపరేపలాడే మువ్వన్నెల జెండాను 10అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా చిత్రించి గురువారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారతదేశం అన్నారు. ఎ తల్లి నినుకన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదన్నారు. అలాంటి భరతభూమి చిత్రాన్ని నా కళతో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో చిత్రించి తల్లి ఋణం తీర్చుకునే అవకాశం రావడం నా అదృష్టం అన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ఆకుపచ్చకు పెసరపప్పు వాడనని తెలిపారు.

## మండల హెడ్ క్వార్టర్‌లో ప్రమాదాల చౌరస్తాలను గుర్తించి తగు చర్యలు తీసుకున్న ఎస్సై



**చిన్నకోడూర్ ప్రజాజ్యోతి ఆగస్టు 14.** చిన్న కోడూరు మండల కేంద్రం లో ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి అని చిన్నకోడూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద యూటర్న్ చేసుకుంటున్న వాహనాలు తరచుగా ఢీకొంటున్నాయి అని ఇట్టి విషయాన్ని చిన్న కోడూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సైఫ్ అలీ చెప్పడంతో వెంటనే స్పందించి ఆ చోటుకు వచ్చి తగిన చర్యలు తీసుకొని సైడ్ స్టీకర్లు వేశారు. ఇక్కడ ప్లే గార్డ్ కట్టి చుట్టుపక్కల వాళ్ళ ఉన్న వాళ్ళందరిని పిలిసి తగు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని గణేష్, కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్,ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి



**సిద్ధిపేట ప్రజాజ్యోతి ఆగస్టు 14.** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరగనున్నందున సిద్ధిపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సీట్లు గెలిచేందుకు పార్టీ శ్రేణులు విజయం కోసం కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. విజయవాడలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో , సిద్ధిపేటకు పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ ను ఆప్యాయంగా పలకరించి పార్టీ బలోపేతం ప్రభుత్వ పథకాల గురించి అమలు చేస్తున్న తీరు ప్రజలు ఏమనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గయాజుద్దీన్ హర్షత్ నజ్జు ఫయాజ్ బబ్బు పాల్గొన్నారు

## శ్రీ విద్యాధరి క్షేత్రంలో కల్వ సుజాత ప్రత్యేక పూజలు



**వర్గల్ ప్రజాజ్యోతి ఆగస్టు 14.** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో గురువారం సాయంత్రం రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలకగా, అనంతరం వేద పండితులు కల్వ సుజాతను శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చదువుల తల్లి శ్రీ విద్యా సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తుండగా, ఆమె ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ సందర్భంగా కల్వ సుజాత ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతృప్తి కలిగించగా, క్షేత్ర అభివృద్ధికి శ్రమిస్తున్న సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఆలయ%శీ% మరింత దినదినాభివృద్ధి చెందాలని అన్నారు. అంతేకాకుండా పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అమ్మవారి చల్లని చూపులు ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం



**జగదేవ్ పూర్ : ఆగష్టు 14(ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో అనారోగ్యానికి గురై గురువారం తెల్లవారుజామున రాచకొండ యాదమ్మ (75) అనే వృద్ధురాలు మృతి చెందింది. విషయం తెలుసుకున్న జగదేవ్పూర్ మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి జగదేవ్ పూర్ మండల రజక సంఘం రజకుల సమస్యలు పరిష్కరిస్తూ మరోవైపు ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ క్రమంలో జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి రాచకొండ సీతయ్య ఆకారం నర్సింలు రాచకొండ బాల్ నరసయ్య రాచకొండ రాములు రాచకొండ శీను జాంగిర్ రాచమల్ల నర్సింలు బెజుగామ అశోక్ పీర్లపల్లి శివకృష్ణ నాగపురి రాములు కడవెరుగు మల్లేష్ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దోమకాటు..వ్యాధుల గాటు..

- ప్రాణాంతక వ్యాధులతో ప్రమాదం
- నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి
- వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
- తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజశేఖర్





**జగదేవపూర్: ఆగష్టు 14(ప్రజాజ్యోతి)** ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో పట్టణాల్లోని వీధులు బురదమాయంగా తయారయ్యాయి. దీంతో దుర్గంధం ప్రబలి చిత్తడి వాతావరణంలో దోమలు వృద్ధి చెందే ఆస్కారం ఉంది. సీజన్‌ల్ వ్యాధులు కలవరపెడుతున్న తరుణంలో దోమకాటు సామాన్యులకు శరాఘాతంగా మారుతుంది. ఆపరిశుభ్రత వాతావరణం, అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థలే దోమలకు ఆవాసాలు. వీటి కాటుకు ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. జిల్లాలో డెంగ్యూ బారిన జనాలు పడ్డారు. దోమకాటుతో వచ్చే వ్యాధులు, వాటి లక్షణాలను వైద్యులు వివరించారు.

**వ్యాధులు ఇలా...**

మలేరియా...ఆడ ఆనాఫీలిస్ దోమ కుట్టడం వలన మలేరియా వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న రోగిని దోమ కుట్టడంతో దాని కడుపులోకి పరాన్నజీవి ప్రవేశించి అక్కడే పెరుగుతుంది. అదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు ఆ వ్యక్తి రక్తంలోకి చేరి మలేరియాకు కారణమవుతుంది. లక్షణాలు... చలి వణుకుతో కూడిన జ్వరం రావడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జ్వరం విడిచి విడిచి వస్తుంటుంది.డెంగీ...పగటి సమయంలో కుట్టే ఏడిస్ ఆడదోమల ద్వారా డెంగ్యూ వ్యాధి సోకుతుంది. ఇది సాధారణ వైరస్ ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో జ్వరం మొదలవుతుంది.లక్షణాలు... హఠాత్తుగా తీవ్ర జ్వరం రావడం, కదలలేనిస్థితి, ఎముకల, కండరాలలో భరించలేని నొప్పి, శరీరంపై ఎర్రని దద్దుర్లు, వాంతులు, వికారం, నోరు ఎండిపోవడంతో పాటు చిగుళ్లు, ముక్కు ద్వారా రక్తం కారుతుంది. చికెన్ గున్యా...ఏడిస్ దోమలతో ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. చేతులు, కాళ్లు, కీళ్లలో వాపు వచ్చి కనీసం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. జ్వరంతో మనిషి బలహీనంగా ఉంటారు.లక్షణాలు...తలనొప్పి, వాంతులు, వికారంతో పాటు హఠాత్తుగా జ్వరం కీళ్ల నొప్పులు సరిగా నిలబడ లేక పోవడం వంటివి.పైలేరియా..దీనిని బోదకాలు అని కూడా అంటారు. క్యూలెక్స్ దోమవల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. శరీరంలోని ఏ భాగానికైనా బోదకాలు సోకుతుంది.లక్షణాలు... తరచూ జ్వరం చంకలు కాళ్ల భాగంలో బిళ్లలు కట్టడం, వెన్నుముక దగ్గర నుంచి అవయవాలపై ప్రభావం చూపుతుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులను నివారించాలంటే వైద్యం ఇంటి నుండి ప్రారంభం కావాలంటున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే తప్పా దోమల నియంత్రణ పూర్తిగా సాధ్యం కాదు. కాబట్టి ఎవరికి వారు ఇంటి లోపల దోమలు లేకుండా చూసుకోవడం మంచిది. దోమ తెరను ఉపయోగించాలి. వేప నూనె , కొబ్బరి నూనె, నిమ్మరసం మిశ్రమాన్ని చర్మంపై రాసుకోవడం ద్వారా దోమల నుంచి విముక్తి పొందవచ్చు. ఇంట్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. టి. కాఫీ పౌడర్ ను నిల్వ నీటిలో చల్లినట్లు అయితే దోమల గుడ్లు నిర్వీర్యమవుతాయి.

**నిర్లక్ష్యం చేయొద్దు...డాక్టర్ రాజశేఖర్**

వర్షాలకు చల్లటి గాలి వీచడంతో విష జ్వరాలు సోకే అవకాశం ఉంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దు. సాధారణ జ్వరం ఉన్న చికిత్స చేయించుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అలాగే ప్రతి ఒకరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

# రైతుల సమస్యలు పట్టవా..

– బీఆర్ఎస్ యూత్ వింగ్ నేత సంతోష్ రెడ్డి



**జగదేవపూర్: ఆగష్టు 14(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పాలనలో కనీసం రైతులు సాగు చేసిన పంటలకు యూరియా అందించలేని దౌర్భాగ్యం నెలకొందని బిఆర్ఎస్ యూత్ వింగ్ నేత సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక రైతు కూడా ఎరువుల కోసం రోడ్డెక్కిన దాఖలాలు లేవన్నారు. కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని కోరితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. నిత్యం జిల్లాలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని, పంటకు సరిపడే ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతుల గోసలు, కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని ఏడాది గడుస్తున్న బోనస్ ఇవ్వలేదని, బోనస్ బోకస్ అంటూ మండి పడ్డారు. రైతు ఏడ్చిన రాజ్యం ఉండదని, ఎద్దు ఏడ్చిన ఏవుసం ఉండదని నానుడిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని, రైతుల ఊసురు ప్రభుత్వానికి తప్పకుండా తగులుతుందన్నారు. రైతులు రోడ్డెక్కి ఇదేమి పాలన కాంగ్రెస్ పాలన..వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన రైతులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి ఆగిపోయిందని, ఏ గ్రామంలో చూసిన బురదమాయంగా రోడ్లు, మురికి కాల్వల దుర్వాసనతో అస్తవ్యస్తంగా తయారు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శులు అప్పులు చేసి ఉద్యోగాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని చెప్పారు. గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు, పంక్షన్ హాళ్లు, పంచాయతీ భవనాలు, సమీకృత భవనాలు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలు ఆటకెక్కించారని ఆరోపించారు. ఏడాదిన్నర పాలనలోనే ప్రజల వ్యతిరేకత వచ్చిందంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా పరిపాలన చేస్తుందో అర్థం అవుతుందని వివరించారు.

## సీసీరోడ్డుపై చెరువును తలపిస్తున్న వర్షం నీరు

– అధికారులకి మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడు లేడు





**నంగునూరు (ప్రజా జ్యోతి)** మగ్గంపూర్ గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాల సమీపంలో సిసి రోడ్డుపై వర్షం నీరు చెరువును తలపిస్తుంది. పాఠశాల సమీపంలో వర్ష నీరు నిల్వ ఉండడం వల్ల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ , మలేరియా సోకే అవకాశం ఉంది. అదేవిధంగా అటు వైపుగా వెళ్లే కాలనీవాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ సిసి రోడ్ డౌన్ కావడం వర్షం నీరు నిల్వ ఉండడం జరుగుతుంది అని మండల పరిషత్ అధికారులకు ఎంపిడిఓకు గ్రామపంచాయతీకారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకునే నాధుడు లేదని మొరపెట్టుకుంటున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ,జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని వేడుకున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**జగదేవపూర్: ఆగష్టు 14(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జి.దుర్గేష్,వబి.అభిషేక్ విద్యార్థులు జిల్లా కేంద్రం సిద్దిపేట లో ఈ నెల 13న జరిగిన అండర్ 15 వాలీ బాల్ సెలెక్షన్లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పీఈటి రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుసూయ, పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరిని అభినందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచి క్రీడల్లో పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## నూతన హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్,ఆగష్టు 14( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గం కోయిల్ మండల్ పరిధిలో కవ్వెళ్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటైన స్టార్ నసీబ్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మనలను పొందాలని, వ్యాపారాన్ని దినదినాభి వృద్ధి చెందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ తాంజీమ్, కొహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయ కులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్, మాజి సర్పంచ్ కలీమ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ సంగారెడ్డి జిల్లా

## ఉపాధ్యక్షుడుగా అమ్రాది యెల్లయ్య



**కొండాపూర్ ప్రజాజ్యోతి** భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కమిటీని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన కమిటీని ప్రకటించారు.ఆ కమిటీలో కొండాపూర్ గ్రామానికి చెందిన అమ్రాది యెల్లయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా అమ్రాది యెల్లయ్య మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి అలాగే తన ఎన్నికకు ప్రత్యక్షంగా,పరోక్షంగా దోహదపడిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో నాకు అవకాశం కలిగినందున పార్టీ యొక్క నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి పార్టీ సిద్ధాంతాలను విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.అదే విధంగా నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను, కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహ పథకాలను అట్టి అడుగున ఉన్న ప్రజలకు చేరేలా పని చేస్తానని తెలియజేశారు.

## భారీ వర్షంతో ఇండ్లులో చేరిన నీళ్లు

**– సహాయక చర్యలు చేపట్టన మాజీ కౌన్సిలర్ తాహేర్ అలీ**





**పరిగి, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో బుదవారం సాయంత్రం నుండి గురువారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి ప్రధాన రహదారితో సహ పలు కాలనీల్లోని రోడ్లు జలమయం అయ్యాయి. దీని వలన ప్రధాన రహదారిలో ట్రాఫిక్ కు ఆటంకం కలిగింది. బిసి కాలనిలో వర్షపు నీళ్ళు ఇండ్లలోకి వచ్చాయి. 14 వార్డులో కాలువలలో నీరు నిండిపోవడంతో నీరు రోడ్డ పైకి ఇండ్లలో చేరతున్నందు 14 వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ మున్సిపల్ సిబ్బందితో కలిసి సహాయ చర్యలు చేపట్టారు. కాలనికి వెళ్లే రోడ్డు పుర్తిగా జలమయం అవ్వడంతో మీర్ తాహేర్ అలీ నీటిలో దిగి పరిస్థితిని తెలుసుకోన్నారు. వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీ వాసులకు తెలుపుతూ తాను ఎల్లప్పుడు అందుబాటులో వుంటానని అన్ని విధాలుగా సహకారం అందిస్తామని అన్నారు.

## తెగిపోయిన చెరువు కట్టను పరిశీలించిన ఎంఆర్ఓ, ఎంపిడిఓ



**ధారూర్ ఆగస్ట్ 14(ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గురుదోట్ల చెరువు కట్ట భారీ వర్షాల కారణంగా బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోయింది. ఈ సంఘటనతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వరద నీరు వచ్చి చేరింది. గురుదొట్ల, అంపల్లి గ్రామస్థులు భయంతో నిద్ర కూడా పోలేదని వాపోయారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ షాజిదా బేగం, మండల అభివృద్ధి అధికారి నర్సిములు ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్, చెరువు దగ్గరకి వెళ్లి పరిశీలించారు. చెరువు వైపు ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మన్సింగ్, మాజీ జడ్పీటీసీ రాములు, ఏరిగేషన్ డిఈ రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో జీవన్గి కాగ్న నది కలకలలాడుతున్నది

**– శ్రీ మహాదేవలింగేశ్వర గర్భగుడిపై ప్రవహిస్తుంది వరద నీరు**
**– చెక్కుచెదరని పురాతమైన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం**





**బషీరాబాద్ ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** ఎన్నో ఏండ్ల గడిచిన పురాతమైన శ్రీ మహాదేవలింగేశ్వర దేవాలయం భారీ వర్షాలు కురిసిన ఎంత వరద నీరు వచ్చినా చెక్కుచెదరని దేవాలయం శ్రీ మహాదేవలింగేశ్వర టెంపుల్. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం ఎడతెరిపి లేకుండా రెండు మూడు రోజుల నుంచి భారీ వర్షం కురుస్తున్న ఎగువ నుండి భారీ వరద నీరుతో కాగ్న నది నిండుకుండలా ప్రవహిస్తుంది ఎంత వరద నీరు వచ్చిన పురాతమైన మహాదేవ లింగేశ్వర దేవాలయానికి చెక్కుచెదర లేకపోయింది అదే మహదేవుని మైమా అని గ్రామస్తులు చుట్టుపక్కల ప్రజలు ఈ విధంగా చర్చించుకుంటున్నారు. గ్రామంలో హనుమాన్ దేవాలయం కొలిమి దగ్గర ఇండ్లలోకి భారీగా వరద నీరు రావడంతో ఆ ప్రాంతవాసులకు ఇబ్బందిగా ఏర్పడింది. మమ్మల్ని ఆదుకోండి అని వరద బాధితులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలోని స్కూల్ బస్సు వరదలో చిక్కుకున్నది దానిని తాడు కట్టి ట్రాక్టర్ సాయంతో బయటికి తొలగించారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నందిగామ, ఆగస్ట్ 14(ప్రజాజ్యోతి) :** నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని నందిగామ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము వెంకటయ్య. కే.నరసింహులు, కేక్ కట్ చేసి శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## షాద్‌నగర్‌లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**జాతీయ పతాకాల పంపిణీ**



**షాద్ నగర్,ఆగష్టు 14(ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సూచనలతో, షాద్‌నగర్ పట్టణంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ స్టేషన్ రోడ్‌లోని ప్రతి దుకాణానికి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. అసెంబ్లీ తిరంగా యాత్ర ఇన్‌చార్జ్ చెట్ల వెంకటేష్ నేతృత్వంలో, పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ అధ్యక్షతన, ఫరూక్‌నగర్ అధ్యక్షుడు పిట్టల సురేష్ సమక్షంలో ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీ మరియు జెండా పంపి ణీలో రాష్ట్ర యువ మోర్చా నాయకులు ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మఠం ఋషికేష్, బోయ కురుమన్న, శ్రీనివాస చారి, జంబుల నర్సింహులు, గజ్జల ప్రవీణ్, మంగాదేవి, గుంటి అనిత, బాలరెడ్డి, రంగన్న గౌడ్, కాసోజు శివ, మాల్చాలం రాము, దివిటీ వెంకటయ్య, శివశంకర్, వికాస్, లింగారం సాయి, గుడాల రమేష్, మధు, సురేష్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ

**– జిల్లాను రెడ్ అలర్ట్‌గా ప్రకటించిన ప్రభుత్వం – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా ఎస్ పీ నారాయణ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్**





**తాండూర్, యాలాల ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. గురువారం రోజు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి తో కలిసి తాండూరు సబ్ డివిజన్ పరిధిలో పర్యటించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నట్లు ప్రకటించిన వాతావరణ శాఖ సూచనల మేరకు తాండూర్, యాలాల, పెద్దేముల్ తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రభుత్వం జిల్లాను రెడ్ అలర్ట్‌గా గుర్తించడం జరిగిందని చెప్పారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో మూడు రోజులపాటు భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలెవ్వరు కూడ నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అత్యవసరం అనుకుంటేనే ఇండ్ల నుండి ప్రజలు బయటకు రావాలని సూచించారు. భారీ భవనాలు, చెట్ల దగ్గర పిడుగులు పడే ప్రమాదం ఉంటుందని ప్రజలు అట్టి ప్రాంతాల్లో ఉండకూడదన్నారు.. పశువులను గ్రాసం కోసం పొలాల్లోకి తీసుకు వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంతెనలు ప్రమాదకరంగా ప్రవహిస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. అట్టి ప్రాంతాల్లో భద్రతకై తగు జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రజలు, పశువుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భారీ వర్షాల మూలంగా పంట నష్టం జరిగినట్లయితే అంచనాలను రూపొందించి నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే యాలాల మండలం కోకట్ సమీపంలో గల కాగ్న నది వంతెన పెద్దేముల్ మండలం ఇందూర్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డి, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఉన్నారు.

## జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**యాలాల్ ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** గురువారం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి తాండూరు పరిసర ప్రాంతాల్లో పొంగిపొర్లుతున్న వాగులు, వరదలను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... భారీ వర్షాల మూలంగా జిల్లాను రెడ్ అలర్ట్‌గా గుర్తించడం జరిగిందని, ప్రజలు వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో మూడు రోజులపాటు భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే ఇండ్ల నుండి బయటకు రావాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అనంతగిరి, కోట్ పల్లి పర్యాటక ప్రాంతాల్లో బోటింగ్, ట్రెక్కింగ్ లు నిలిపివేయడం జరిగిందని పర్యాటకులు ఎవరు రాకూడదని కలెక్టర్ తెలిపారు. పెద్ద పెద్ద భవనాల దగ్గర, చెట్ల దగ్గర పిడుగులు పడే ప్రమాదం ఉంటుందని ప్రజలు అట్టి ప్రాంతాల్లో ప్రజలు ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. పశువులను కాపాడుకునే దిశగా గ్రాసం నిమిత్తం బయటకు తీసుకు వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. పెద్ద మొత్తంలో వాగులు, వంతెన వద్ద నీరు ఉప్పొంగితే అధికారులకు సమాచారం చేరవేసినట్లయితే భద్రతకై తగు జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మనుషులు, పశువుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ కోరారు. భారీ వర్షాల మూలంగా పంట నష్టం జరిగినట్లయితే అంచనాలను రూపొందించి నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా యాలాల మండలం కోకట్ వద్ద కాగ్న నది వంతెనను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి యాలాల ఎమ్మార్వో మండలం వెంకటస్వామిలతో సీఐ ఎస్ఐ ఆర్ ఐపాటు రెవెన్యూ, విలేజ్ సెక్యూరిటీలు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరో రెండు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14(ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, (సమాచార పౌరసంబం ధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రివర్యులు వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారు లుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికా రులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాం తాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతేక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి కోడంగల్ నుండి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సమస్య జరుగలేదని, పరిగి, కోడంగల్, వికారాబాద్, తాండూర్ నియోజక వర్గంల లో లోత్తట్టు ప్రాంతాలలో పట్టిష్ట చర్యలు చేపడుతున్నట్లు, అనంతగిరి ప్రాంతాన్ని మూసివేస్తున్నట్లు, బోటింగ్, ట్రెక్కింగ్ ఉండదని, పర్యాటకులు ఎవ్వరు కూడా అనంతగిరికి రాకుడదని సూచించామని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీ లాల్, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాయికల్ గ్రామంలో ఘనంగా సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమం

**2 లక్షల సొంత ఖర్చుతో గ్రామం అంతా సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన కాంగ్రెస్ యువనాయకుడు శ్రీనివాస్**




**షాద్ నగర్,ఆగష్టు 14(ప్రజాజ్యోతి) :** ఫరూక్ నగర్ మండలపరిధి లోని రాయికల్ గ్రామంలో ఇటీవల వరసగా జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో ఉంచుకున్న గ్రామ యువ నాయకుడు రాయికల్ శ్రీనివాస్ గ్రామ భద్రత కోసం రూ 2లక్షల సొంత ఖర్చుతో గురువారం సీసీ కెమెరాల ప్రారంభోత్సవ క్రయకామాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,సిఐ విజయకుమార్ విచ్చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైవే పక్కన ఉన్న రాయికల్ గ్రామం ఎల్లప్పుడూ రద్దీగా ఉండడం వల్ల భద్రతా చర్యలు అత్యవసరంఅని,సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరపున, గ్రామ భద్రత కోసం విశేషంగా సహకరించిన రాయికల్ గ్రామ కాంగ్రెస్ యువనాయకుడు శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ సర్పంచ్ దిద్దుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మహిళా సంఘం నాయకురాలు యశోదమ్మ మరియు వాళ్ళ బృందం,; ఎర్రోళ్ల యాదయ్య , మహమ్మద్ సమద్, వార్డు మెంబర్ మెకానిక్ శంకరయ్య, ఒళ్ళు శేఖర్ రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య, నూకల రామచంద్రయ్య, పాండు గౌడ్, బాసుపల్లి యాదయ్య, బ్యాగరి యాదగిరి, బ్యాగరి చిన్నయ్య, మాసగళ్ల చెన్నయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, గడ్డపు కృష్ణయ్య,; డీజే వేణు, బాలు, ప్రశాంత్, సందీప్, అభి, కారోబర్ యాదయ్య, పాషా, బాసుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**: కలెక్టర్ ప్రతీక్ జైన్**



**కోడంగల్ ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో భారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి బొమ్మరాస్ మండల పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి కింద పారుతున్న వాగును కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పరిగి మండలంలో "భూ ప్రకంపనాలు"..

**.. ఇండ్ల నుండి బయటికి పరుగులు తీసిన జనాలు**




**పరిగి, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి) :** భారీ వర్షాలుతో తోపాటు వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో గురువారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. పరిగి మండలంలోని రంగాపూర్, బసిరెడ్డి పల్లి తోపాటు న్యామత్ నగర్ గ్రామాలలో గురువారం తెల్లవారుజామున 3:47 నిమిషాలకు భూమి మూడు సెకండ్ లపాటు ప్రకంపించింది. పెద్ద శబ్దముతో భూమిలో ప్రకంపనలు రావడంతో జనాలు ఇండ్ల నుండి బయటికి పరుగులు తీసారు. భారీగా వర్షంతో సతమతమవుతున్న జనాలు భూ ప్రకంపనాలతో భయభ్రాంతులకు గురైనారు. దాదాపు 3 సెకన్లపాటు భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రత తక్కువ కావడంతో ఎలాంటి నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**గ్రామాలను సందర్శించిన కలెక్టర్ :** పరిగి మండలం రంగాపూర్, బసిరెడ్డి పల్లి తోపాటు న్యామత్ నగగ్రామాలలో భూమి ప్రకంపనల ఘటన సందర్భంగా గ్రామాలలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జెన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఆర్డిఓ వాసు చంద్ర సందర్శించారు. భూమి ప్రకంపనల గురించి స్థానికులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అప్రమత్తంగా వుండాలని అధికారులకు ఆదేశించారు.

## లోతట్టు గ్రామాల ప్రజల ప్రముత్తంగా ఉండాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగష్టు 14(ప్రజాజ్యోతి) :** లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం లో గోధుమ గూడ గ్రామాన్ని పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త గా ఉండాలని, అత్యవసర మైతే తప్ప బైటకు రాకూడదని, చెరువులు, కాలువల దగ్గర కు గ్రామస్తులు చేపలు పట్టడానికి వెళ్ళరాదని, ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. రైల్వే బ్రిడ్జి దగ్గర నీటి ప్రవాహం తగ్గే వరకు వాహనాల రాకపోకలను నిలిపి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ జిల్లాను రెడ్ అలర్ట్ గా నిర్ణహించినందున ప్రజలు అందరు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎం పిడిఓ వినయ్ కుమార్, ఎం పి ఓ దయానంద్, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత దేశ, తెలంగాణ రాష్ట్ర, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు, అనాధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ...భారత దేశ, తెలంగాణ రాష్ట్ర, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, కార్పొరేట్లకు, అధికారులకు, అనాధికారులకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకు నేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. ప్రజాభివృద్దే కేంద్ర బిందువుగా,ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా సీఎం రెంవత్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారు అని,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, ప్రతి సంక్షేమ పథకం పేదవారికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్రంఅని ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చే ముందు పేద ప్రజలను గుర్తుకు తెచ్చుకోవాలని మహాత్మాగాంధీ చెప్పారు. అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొనడం జరిగినది,యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో,గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునివ్వడం జరిగినది,ప్రజా పాలన దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.ఎందరో మహానుభావుల త్యాగపలం స్వతంత్ర భారతం అని, మహానియులను స్మరించుకోవడం మన విధి అని,ఈ నెల ఆగస్ట్ 15 న ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా ఇంటి ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురావేసి, స్వతంత్ర భారత కీర్తిని నలుదిశలా చాటాలని,అన్నారు.స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ,వారి స్ఫూర్తిని ముందుకు తీసుకోని వెళ్లాలని కోరారు.సంక్షేమం, అభివృద్ధి దిశగా మన భారత దేశం అడుగులు వెయ్యటంలో ప్రతి భారతీయుని పాత్ర ఉండాలని అన్నారు.ఏ దేశమేగిన,ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్నీ ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని భారతదేశ ఖ్యాతిని పెంచాలని కోరారు. సర్వమత సమ్మేళనంగా ముందుకు భారతీయులు కదిలి, దేశ అభివృద్ధికి తోడ్పాడాలని పిఏసి చైర్మన్ గాంధీ కోరారు.

## గొల్లపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవానికి విస్తృత సన్నాహాలు

గొల్లపల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు గొల్లపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం (ఎంఆర్ఓ ఆఫీస్), విద్యుత్ శాఖ కార్యాలయం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విస్తృత ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ప్రతి సంస్థ తమ ప్రాంగణాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సిబ్బంది మరియు విద్యార్థుల సత్కారాలు, ప్రజా అవగాహన కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండల పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో సమన్వయం చేస్తూ సురక్షా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, స్థానిక శాంతి భద్రతా ఏర్పాట్లకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాన కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంఆర్ఓ కార్యాలయంలో, జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తు చేస్తూ ప్రసంగాలు, గ్రామ స్థాయిలో స్వచ్ఛ భారత్, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో సిబ్బంది, స్థానిక ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా నిర్ధారణకు పూనుకుని, వేడుకల సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల పర్యవేక్షణ, మరమ్మతులు ముందుగానే పూర్తి చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం రోజున విద్యుత్ వినియోగ భద్రతపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహంగా జరగనున్నది. విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమాలను అలంకరించనున్నారు. ఉత్తమంగా ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించేందుకు ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహంగా, దేశభక్తి వాతావరణంలో జరగేందుకు అన్ని విభాగాలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రజలందరూ త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని నిలబెట్టేలా అధికారులు పిలుపునిచ్చారు.

## సింధు నది జలాలపై అంతర్జాతీయ తీర్పు : భారత్ ధీటైన నిరాకరణ

గొల్లపల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)

భారత్ %-% పాకిస్తాన్ దేశాల మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న సింధు నది జలాల వివాదం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది. హేగ్ నగరంలోని శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం ఇటీవల పాకిస్తాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పులో సింధు, జీళ్లం, చెనాబ్ నదుల జలాలను పాకిస్తాన్ వినియోగం కోసం నిరంతరంగా ప్రవహించేలా భారత్ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. 1960 సంవత్సరంలో కుదిరిన సింధు జలాల ఒప్పందంలోని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసింది. పాకిస్తాన్ ఈ తీర్పును తమ విజయం గా ప్రకటిస్తూ, భారత్ వెంటనే జలాల ప్రవాహాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం సింధు, జీళ్లం, చెనాబ్ నదుల ప్రధాన వినియోగ హక్కు పాకిస్తాన్‌కే కేటాయించబడింది. భారత్‌కు పరిమిత స్థాయిలో వ్యవసాయం, త్రాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం మాత్రమే వినియోగ హక్కులు ఉన్నాయి. అయితే భారత్ ఈ తీర్పును పూర్తిగా తిరస్కరించింది. శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానానికి ఈ అంశంపై అధికార పరిధి లేదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. సింధు జలాల ఒప్పందంలో తలెత్తే సమస్యలు తటస్థ నిపుణుల సలహా ద్వారానే పరిష్కరించాల్సి ఉంటుందని, అంతర్జాతీయ న్యాయస్థానం జోక్యం చట్టబద్ధం కాదని స్పష్టం చేసింది. గత ఏప్రిల్ నెలలో పాకిస్తాన్ ప్రోత్సహించిన ఉగ్రదాడుల అనంతరం భారత్ "ఆపరేషన్ సింధూర్" లో భాగంగా పాకిస్తాన్‌కు సింధు జలాల విడుదలను నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్తాన్ వ్యవసాయం, ఆర్థిక రంగాలపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. నిపుణుల ప్రకారం, భారత్ తీర్పును నిరాకరించడం భవిష్యత్తులో సింధు జలాల ఒప్పందం అమలుపై అనిశ్చితి పెంచవచ్చని భావిస్తున్నారు. నీటి వనరులపై ఉన్న అంతర్జాతీయ వివాదాల పరిష్కారం కోసం కొత్త చర్చలకు ఇది దారితీయవచ్చు. రాబోయే నెలల్లో ఇరుదేశాల మధ్య జరిగే దౌత్య చర్చలు, మధ్యవర్తుల జోక్యంతో ఈ సమస్యకు ఏవిధమైన పరిష్కారం లభిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

జగిత్యాల టౌన్,ఆగస్టు 14, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి





వేడుకలు పురస్కరించుకొని పిల్లలు గోపిక కృషిని వేషాధారణలు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ధర్మమును నిలబెట్టుటకు అందర్నీ సన్మార్గం నడపడానికి విష్ణు అవతారంగా కృష్ణుడిని భావిస్తాము శ్రీకృష్ణుడు బాల్యంలో చేసిన అల్లరి కి గాను ఏ అల్లరైన మంచి కొరకే అని తెలుపుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ఫిరోజ్, అఖిల్, రాము,నిహారిక, దివ్య,పోషకులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల



కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ కా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా యువమోర్చా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత దేశ పతాకం అయిన త్రివర్ణ పతాక వైభవాన్ని చాటడంలో భాగంగాప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు బీజేపీ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల గర్వంతోఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా,మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతోజాతి సమైక్యతకు ప్రతీకగా ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం దేశభక్తిని చాటుకుందాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, సీనియర్ నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, ఉడుగుల యాదగిరి, పారేపల్లి సంజీవరెడ్డి, పిట్ల శ్రీశైలం, బందారపు లక్ష్మారెడ్డి, ప్రదీప్ రెడ్డి ,సోషల్ మీడియా కన్వీనర్ మాలోత్ కిరణ్ నాయక్ ,పట్టణ అధ్యక్షుడు గంట బాలకృష్ణ, వంగల రాజు, వంగ శ్రీకాంత్, షాగ లక్ష్మణ్ ,ఆకుల సాగర్, దాసరి పవన్, పరశురాములు ,నరసయ్య, భాను ,బాల్ రెడ్డి, అరవింద్, రంజిత్, కుమార్, గణేష్, రమేష్ ,కిష్టయ్య, మహేష్, పట్టూరి రాజేశం గుప్తా, దిటి నరసయ్య, చందుపట్ల రామ్ రెడ్డి ,లంబ కిషన్, వినయ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానం వల్లే యూరియా కొరత

ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు14 (ప్రజాజ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలో రైతులకు యూరియా కొరతకు కారణం కేంద్ర ప్రభుత్వమేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ గురువారం అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా పంపక పోవడం వల్ల ఈ కొరత ఏర్పడిందన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవచూపి రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉండి కూడా లాభం లేదన్నారు ఆరోపణలు చేయడం ప్రమాణాలు చేస్తాననడం తప్ప కేంద్రమంత్రి బండి సంజయ్ చేయడం ఏ మాత్రం పనులు చేయడం లేదన్నారు నిజంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కటి కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్ మరో మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం నుండి నిధులు తేవడంలో విఫలమయ్యారని రూపాయలు పన్నుల రూపంలో కేంద్రానికి కడితే రాష్ట్రానికి పావలా కూడా ఇవ్వడం లేదన్నారు ఈ



అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ తో పాటు ప్రాంతీయ పార్టీలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని అన్నారు తెలంగాణకు రావలసిన మెట్రో రైలు కానీ విద్యాసంస్థలు కానీ త్రిబుల్ ఆర్ రోడ్డు కానీ మంజూరు చేయడం లేదని అన్నారు వేల కోట్ల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి నాయకులు చెన్నిబాబు సూడిది రాజేందర్ మండే శ్రీనివాస్ గంట బుచ్చగౌడ్ అంతర్పుల గోపాల్ రాములు నవాబ్ ఏలియాస్ తదితరులు ఉన్నారు.

## తాత జ్ఞాపకార్థం మనవడి ఉదారత

### ప్రతి సంవత్సరం పాఠశాలలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్

తంగళ్ళపల్లి ఆగస్టు 14: (ప్రజా జ్యోతి):

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి



గ్రామ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ఎల్లయ్య జ్ఞాపకర్థం స్కూల్ కు సౌండ్ సిస్టమ్, అంప్లిఫైర్, మౌత్ డొనేట్ చేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్. గుగ్గిళ్ళ ఎల్లయ్య గ్రామానికి ఎన్నో సేవలు అందించారనీ వారి జ్ఞాపకర్థం ప్రతి సంవత్సరం స్కూల్ లో సేవ కార్యక్రమాలు కొనసాగిస్తానని ఈ సందర్బంగా తెలిపిన రమేష్. ఈ సందర్భంగా రమేష్ కు ధన్యవాదాలు తెలిపిన పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో సారాంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల అంజయ్య, సిరిసిల్ల కిషన్,గుగ్గిళ్ళ భూమేష్, గుగ్గిళ్ళ రాజేశం, గుగ్గిళ్ల నరహరి,ఇమ్మనేని అమర్ రావు, సిరిసిల్ల మహేష్,గుండి మహేష్, గాదం సురేష్,గుగ్గిళ్ళ సంతోష్,దాసరి గణేష్, కోల రమేష్, కోల శ్రీనివాస్, సుంకటి రమేష్, కోల పర్శురాములు, గడ్డమీది సత్తయ్య, ఎండి. అబుబుకర్, ఎండి. షేంషుర్, సుంకటి సురేష్,పాలకుర్తి ఎల్లయ్య,కోల శ్రీకాంత్ మరియు స్కూల్ హెచ్ఎం సంగెమ్ రాజేష్, వి వి ఫ్యాకల్టీ సిరిసిల్ల కవిత, సుల్తాన్ సౌజన్య పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజాజ్యోతి), ఆగస్టు 14:

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలకు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.25 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు .




ఉదయం 9.33 నుంచి 9.45 వరకు గౌరవ వందల స్వీకారం, పరేడ్ ఉ ంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాస్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవితం చిరునవ్వుతో వెలుగొందాలి

గోల్లపల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

జీవితం అనేది ఎంతో చిన్న ప్రయాణం. పుట్టిన క్షణం నుంచి చివరి ఊపిరి వరకు మనకు లభించే సమయం విశ్వ సృష్టి చరిత్రలో ఒక క్షణం కన్నా తక్కువ. ఈ చిన్న ప్రయాణంలో ఎన్ని కష్టాలు, ఎన్ని బాధలు ఎదురైనా కోల్పోకూడనిది చిరునవ్వు. చిరునవ్వు మనసుకు నిశ్చింతనూ, హృదయానికి వెలుగునూ ఇస్తుంది. అది కేవలం మన ముఖాన్నే కాకుండా మన చుట్టూ ఉన్నవారి హృదయాలను కూడా సంతోషంతో నింపుతుంది. ఈ రోజుల్లో చాలామంది ఆనందాన్ని డబ్బు, ఆస్తులు,



భౌతిక సౌఖ్యాలతో సమానంగా భావిస్తున్నారు. కానీ ఇవి తాత్కాలిక ఆనందాన్ని మాత్రమే ఇస్తాయి. అసలైన సంతోషం మన హృదయాన్ని తృప్తి పరచే సంబంధాలలో, మన కోసం ఎదురుచూసే మనుషుల్లో, మనను గుర్తు పెట్టుకొని ప్రేమగా పలకరించే హృదయాలలో ఉంటుంది. జీవితంలో కష్టాలు, విపత్కర పరిస్థితులు, నిరాశలు తప్పనిసరి. అవి మనకు ఒక ముఖ్యమైన పాఠం నేర్పుతాయి ం మన సంతోషం బయటి పరిస్థితులపై ఆధారపడకూడదని. చిరునవ్వు కష్టాలను తేలిక చేస్తుంది, మనసుకు ధైర్యాన్ని ఇస్తుంది, మన చుట్టూ ఉన్నవారికి ప్రేరణను అందిస్తుంది. సంతోషభరితమైన మనసు సమస్యలకు సరైన పరిష్కారాన్ని కనుగొనగలదు. విజయాన్ని చాలామంది సంపదతో కొలుస్తారు. కానీ నిజమైన విజయాన్ని మన మీద ప్రేమ, గౌరవం, ఆప్యాయత చూపించే మనుషుల సంఖ్య నిర్ణయిస్తుంది. ప్రతిరోజూ మన గురించి ఆలోచించే, మన పరిస్థితిని అడిగే, మన కష్టసుఖాల్లో తోడుగా నిలిచే వ్యక్తులే మన జీవితపు నిజమైన ఆస్తి. డబ్బు, ఆస్తులు, పదవులు ఇవన్నీ కాలంతో కలిసిపోతాయి. కానీ మనసుతో కట్టుకున్న బంధాలు కాలాన్ని మించిన శాశ్వతత్వం కలిగినవే. అందుకే మనం సంపాదించవలసింది కేవలం డబ్బు కాదు ం మానవ హృదయాలు. ప్రతి రోజూ మన చుట్టూ ఉన్నవారికి చిరునవ్వు పంచుదాం, ప్రోత్సాహం నింపే మాటలు చెప్పుదాం, అవసరమైనప్పుడు చేయి అందిద్దాం. ఇవే మన జీవితాన్ని అర్థవంతం చేస్తాయి, చిరస్మరణీయంగా నిలుపుతాయి. ఎన్ని కష్టాలున్నా చిరునవ్వుతో జీవించడం ఒక కళ. ఈ కళను అలవాటు చేసుకున్నవారు ఎప్పుడూ ఒంటరిగా ఉండరు. ఎందుకంటే వారి చుట్టూ ప్రేమ, ఆప్యాయత, స్నేహం ఎల్లప్పుడూ వెలుగులా ఉంటుంది. జీవితం నిజంగా చాలా చిన్నది ం కాబట్టి ప్రతి క్షణాన్ని చిరునవ్వుతో వెలుగొందిద్దాం.

అనంతుల భూమయ్య
అధ్యక్షుడు, పట్టణ ఆర్య వైశ్య మహా సంఘం.గొల్లపల్లి

## గంగపుత్ర భీష్మ పితామహ విగ్రహావిష్కరణ

రాయికల్,ఆగస్టు 14, (ప్రజాజ్యోతి)

రాయికల్ మండలం చర్ల కొండాపూర్ గ్రామంలో గురువారం రోజున గంగపుత్ర భీష్మ పితామహ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ





కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఉదయ శ్రీ,రాణి సాయి కుమార్ నాయకులు రాజేందర్ గౌడ్ లక్ష్మీ నారాయణ భూపతి హరీష్ మహేంద్ర బాపు సురేష్ నాగరాజు శివ తోపరపు శివ నర్సయ్య రాజం నారాయణ గంగపుత్ర కుల సంఘ నాయకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 14, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలో 41 42 43 46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల



శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మన్సూర్,నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ఖాజిం అలీ,సుధాకర్,కో ఆప్షన్ హసిబొద్దిన్,మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం,బాలేశంకర్,తోటమల్లికార్జున్,కూతురు పద్మ శేఖర్,కూతురు రాజేష్,బోడ్ల జగదీష్ ,డిష్ జగన్ పంబాల రాము,అహమ్మద్,ఏఓ శ్రీనివాస్ డిఈ ఆనంద్,వరుణ్,ఏ ఈ శరన్ అనిల్, నాయకులు పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, జమీల్,శరత్ రావు,రంగు మహేష్,ప్రవీణ్ రావు,పవన్ గౌడ్,లింగారెడ్డి,గంగాధర్,వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం.

సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి)
పట్టణంలోని సిద్ధారం రోడ్ లో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో పోలిశెట్టి వారి నూతన వధూవరులు నందిని, సాయికుమార్ వివాహం గురువారం చేసుకున్నారు. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు



డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించినారు. నిండు నూరేళ్లు,పిల్లాపాపలతో చల్లగా ఉండాలని దీవించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,యూనిస్, తదితరులు ఉన్నారు.

## పాలకుర్తి మృతికి ఎమ్మెల్యే రాగమయి పరామర్శ

సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు ఇటీవల ఓ ప్రమాదంలో మృతి చెందినారు.



గురువారం ఆయన దిశదినకర్మ కావడంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో నరుకుల్ల అప్పారావు,దండు యోహాను, ఉడతనేని అప్పారావు, పానేం ఈశ్వర్ కాంగ్రెస్ నాయకులు,కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఇనపనూరి మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి

సత్తుపల్లి ఆగస్టు14(ప్రజా జ్యోతి).
పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన రిటైర్డ్ వార్డెన్ ఇనపనూరి



నాగేశ్వరరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు సహాయ,సహకారాలు అందించారని విచారం వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

ఇల్లందు, ఆగస్ట్ 14, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నిర్వహించే 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్టు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక



విలేకరులతో మాట్లాడుతూ విధులలో వీరు కనబరిచిన క్రమశిక్షణ, కష్టం, శ్రమను గమనించిన సింగరేణి సంస్థ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేయాలని తోటి ఉద్యోగులకు కూడా మీరు స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడంలో మీ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఎన్సిడబ్ల్యుఏలో కెఓసి 2 ఫిట్టర్ గా పనిచేస్తున్న బండి సీతారాములు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అయ్యారని, వీరిని కొత్తగూడెంలో సి అండ్ యండి బలరాం చేతుల మీదుగా సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. జెకె 5 ఓసీ ఈపి ఆపరేటర్ దారావత్ గోపి సింగ్, జెకె 5 ఓసీ ఈపి ఆపరేటర్ అరికల లక్ష్మణ్ రావు, కెఓసి 2 ఎలక్ట్రీషియన్ గుగులోత్ బసు, కెఓసి 2 హెడ్ ఓవర్మన్ తుమ్మ రాజేశ్వర్ రావు, సిహెచ్పి జనరల్ మజ్దూర్ రామచంద్రపురపు హేమంత్ కుమార్ లను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని, వీరిని జెకె కాలనీ సిఈఆర్ క్లబ్ లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని కోరారు.

## ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి ..

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు



చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని,ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రోడ్ల వెడల్పు



చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని,ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు.నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు.అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు,పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు,కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పరస్పర దాడులు ఏడుగురు అరెస్టు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై



కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో మద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వరించడంతో మొదలైన గొడవ,పాత కక్షలు కూడా తోడు కావడం, కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు. దాడుల పాల్పడిన నేపథ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారని, ఇద్దరు పరారీ వున్నారని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించరా లేదా తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా అందరికి మూత్ర పరీక్షలు నిర్వహించి,గంజాయి.మాదక ద్రవ్యాలు తీసుకోలేదని నిర్ధారించారు.గంజాయి తీసుకునే వ్యక్తులకు 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.రుదావత్ దుర్గా భవానీ ఫిర్యాదుతో %ూ%1 గోపాల్, %ూ%2 వేణు,%ూ%3 వినోద్,%ూ%4 లక్ష్మి, %ూ%5 కవిత.బానోత్ వేణు ఫిర్యాదు తో %ూ%1 రాకేష్,%ూ%2 శ్రీనాథ్, %ూ%3 మహేష్ %ూ%4 ఉమేష్,%ూ%5 వరుణ్ తేజ,%ూ%6 కార్తీక్ లపై కేసులు నమోదు చేశారు.ముఖ్యంగా ఎలాంటి ఆధారాలు,నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని,సంభంధిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

## బీఆర్ఎస్ హయాంలోనే శాంతి భద్రతలకు విఘాతం

**పది ఏళ్లలో వేల ఎకరాల భూములు కబ్జా**


**భరించలేకనే ప్రజలు పక్కన పెట్టారు**

**ప్రజాపాలనపై తాత మధు కి కడుపుబ్బు**

**ముగ్గురు మంత్రులు నిరంతర శ్రామికులు**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఫైర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక బీఆర్ఎస్ హయాంలోనే శాంతి భద్రతలకు విఘాతం కల్పించారని,నేడు రాష్ట్రంలో,జిల్లాల్లో ప్రజలు సుఖంగా వారి పనులు వారు చేసుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఎమ్మెల్సీ తాత మధు అనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేల ఎకరాల భూమి, గుట్టలు కబ్జాకు గురైందని ఎంతోమంది అమాయకులు నరకయాతన అనుభవించారాని విమర్శించారు.మీ



హయాంలోనే తయారైన ఇంకొంతమంది దొంగలు మిగిలారని వారికి కొద్ది రోజుల్లోనే చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసింగ్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత తాత మధు కు లేదని గతంలో పోలీస్ వ్యవస్థ ను పార్టీ కార్యకర్తల్లా వాడుకున్న ఘటనలు కోకొల్లలు అని ఆరోపించారు.పోలీసు అధికారులను మీ గడీలకు కాపలా పెట్టుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోలీసు వ్యవస్థను ఉపయోగించుకొని మీరు చేసిన అఘాయిత్యాలు ప్రజలకు తెలుసనని ఈనాడు రాష్ట్రంలో మంత్రులు ప్రతి ఒక్కరు కష్టపడి రాష్ట్ర అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించడానికి నిరంతర శ్రామికుల్లా పరితపిస్తున్నారని అన్నారు. అది చూసి ఓర్వలేక కారు కూతలు కూస్తున్న మీకు ప్రజలు మళ్ళీ ఇదే గతి పట్టించడం ఖాయమని అన్నారు. సుభిక్షంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో జిల్లా క్షేమంగా ఉందని నోరు ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. మీ హయాంలో గల్లి గల్లికి గంజాయి పొట్లాలు అమ్మి యువతని మత్తులో మమేకం చేసి మీరు పరిపాలన కొనసాగించారని అన్నారు. అలాంటి వారిని ఏరి పారేసే పనిలో ప్రభుత్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రజా పాలన ప్రజలకు అందించాలని మంత్రి మండలి శ్రమిస్తుంటే దానిపై కడుపుబ్బు ఎందుకు అని ప్రశ్నించారు.సెలవు దినాల్లో కూడా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారికి మేము ఉన్నామంటూ భరోసా కల్పిస్తూ ముందుకు పోతున్న మంత్రులపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. తస్మాత్ జాగ్రత్త మీలాగా గడీల పాలన కాదు ప్రజల గడప దగ్గరకు పోయి ప్రజాపాలన అందించే సువర్ణమైన అవకాశం మాకు ప్రజలు కల్పించారు. కాబట్టే మేము ఈరోజు ప్రజాపాలనను ప్రజలకు అందిస్తున్నాం.తాత మధుగా ఇకనైనా మీరు ఇలాంటి కారు కోతలు మానేసి నిజ నిజాలు తెలుసుకోవాలని లేని ఎడల కచ్చితంగా మీకు సరైన గుణపాఠం చెప్పడానికి మరల కూడా మా కార్యకర్తలు నాయకులు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.


## అన్నపురెడ్డిపల్లి వీధి కుక్కల ఉచ్చులో ప్రజల జీవన భయం

### చిన్నారి పై దాడితో గ్రామంలో ఆందోళన, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 14, ప్రజా జ్యోతి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వీధి కుక్కల



సమస్య ముదురుతోంది. నిరాధారంగా తిరుగుతున్న ఈ కుక్కలు గ్రామంలోని ప్రధాన వీధులు, గల్లీలు, రహదారులు అన్నీ ఆక్రమించేసినట్లుగా కనిపిస్తున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా గుంపులుగా తిరుగుతున్న ఈ కుక్కలు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం గ్రామంలోని పెద్ద వీధిలో ఆడుకుంటున్న లాకావత్ హర్షత్ రామ్ నాయక్, బాలాజీ



కుమారుడు, వయసు 4 సంవత్సరాలు అనే చిన్నారి పై ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో బాలుడికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. చిన్నారి అరుపులు విని దగ్గరలో ఉన్న పెద్దలు పరుగెత్తుకుని వచ్చి కుక్కలను తరిమేశారు. గాయపడిన బాలుడికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. ఈ సంఘటనతో గ్రామ ప్రజల్లో ఆగ్రహం, భయం నెలకొంది. గత రెండు నెలలుగా ఈ సమస్య తీవ్రమవుతోందని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధుల్లో నడవడం సాహసమేనని గ్రామస్థులు చెబుతున్నారు. పాఠశాలలు, ఆంగన్‌వాడీ కేంద్రాల వద్ద, బస్సు స్టాప్ దగ్గర, మార్కెట్ ప్రాంతాల్లో కుక్కలు తిరుగుతుండటంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా సందర్భాల్లో ఈ కుక్కలు పశువులపై, కోళ్లు, మేకలపై దాడి చేసి నష్టం కలిగిస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల సంఖ్య నియంత్రణలో లేకపోవడం వల్ల రేబీస్ (పిచ్చికుక్క) వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు పంచాయతీ సమావేశాల్లో ఈ సమస్యను ప్రస్తావించినా, ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. కుక్కలను పట్టుకొని శాశ్వత పరిష్కారం చూపించాలి, వాటికి అవసరమైన టీకాలు వేయాలి, ఆహారం కోసం చెత్త బుట్టలు వీధుల్లో పారవేయకుండా చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు. మా పిల్లల భద్రత మాకు ముఖ్యమైంది. అధికారులు ఇప్పుడైనా మేల్కొని చర్యలు తీసుకోవాలి. లేకపోతే మేమే రహదారులపైకి వచ్చి ఆందోళనలు చేస్తాం అని కొంతమంది గ్రామస్థులు హెచ్చరించారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని, వెంటనే పశుసంవర్ధక శాఖ, స్థానిక సంస్థలు సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యువతకి ఆదర్శం మౌనిక

**వనవాసీ ప్రశిక్షణ టోలీ సభ్యులు కొరివింద రామచంద్రయ్య**

చర్ల, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి ) :
చర్ల మండలంలోని వనవాసి పరిషత్ కి మౌనిక ఉద్యోగం పొందిన మొదటి నెలలోనే పేద విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అబినందనీయమని, ఇంతటి మహత్కార్యంకు వడిగట్టిన సుందర




మౌనిక యువతకే ఆదర్శనీయమని అఖిల భారతీయ వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రశిక్షణ టోలీ సభ్యులు కొరివింద రామచంద్రయ్య అన్నారు. చర్ల మండలం జిపి పల్లి గ్రామానికి చెందిన సుందర పెద్దిరాజు – లక్ష్మి దంపతుల కుమార్తె మౌనిక ఇటీవల ఇండియన్ బ్యాంక్ లో ఆర్ డి వో గా ఉద్యోగం పొందింది. తన మొదటి వేతనంలో నుండి 20 వేల నగదును వెచ్చించి వనవాసీ విద్యార్ధి నిలయంలో ఒక విద్యార్ధిని దత్తతకు తీసుకొంది. ఇలా మూడేళ్ల పాటు ఏడాదికి రూ. 20 వేల చొప్పున విద్యార్ధి చదువుల కొరకు ఆమె నగదును అందచేయనుంది. గురువారం చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నగదుకు సంబంధించిన పత్రాన్ని మౌనిక ఆమె తండ్రి పెద్దిరాజు వనవాసీ అఖిల భారతీయ ప్రశిక్షణ సభ్యులు రామచంద్రయ్య కు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే గొప్ప మనసును చాటిన మౌనిక యువతీ, యువకులకు ఆదర్శప్రాయంగా నిలచారని అబినందించారు. ప్రతి ఒక్కరూ పేద విద్యార్థుల చదువులకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. యువత జీవితం చదువులతోనే ముడిపడి ఉంటుందని తెలిపారు. కుటుంబంలోని ఒక్కరు చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా స్థితిమంతులవుతారని వెల్లడించారు. చర్లలోని నిలయ కమిటీ సభ్యుల పనితీరు స్ఫూర్తి దాయకమని అన్నారు. పేద విద్యార్థుల చదువులను ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టడం అబినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సైతం ఇటువంటి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ గౌరవ సలహాదారు బివిఎస్ఎల్ నరసింహారావు, ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, సంఘటనా కార్యదర్శి కోరెం రామారావు, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యులు పాశికంటి శ్రీదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, కారం శేఖర్, సున్నం రాజేష్ పాల్గొన్నారు.










Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967